# అఖండ భూమి
AKANDA BHOOMI TELUGU DAILY


ఎడిటర్ : యం. ఈశ్వరయ్య | సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 278 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 20-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




అది నాకు గోల్డెన్ మూమెంట్: సచిన్



కవిత అరెస్ట్

## చర్చలకు సిద్ధమన్నా చంపేస్తారా?: మారేడుమిల్లి ఘటనపై సీపీఐ రామకృష్ణ



- మారేడుమిల్లిలో హిడ్మా ఎన్‌కౌంటర్‌పై సీపీఐ ఆగ్రహం
- ఇది ప్రభుత్వ దుర్మార్గపు చర్య అని రామకృష్ణ విమర్శ
- ఘటనపై వెంటనే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్

అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా సహా మిగతా 2లో

సమాజం పట్ల బాధ్యతను పెంపొందిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాయి

ప్రధాని మోదీకి ఏపీ ప్రజలు, సత్యసాయి భక్తుల తరపున కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేశ్

మారుమూల గ్రామంలో పుట్టిన ఒక దైవిక లక్ష్యమే సత్యసాయి: నారా లోకేశ్

శ్రీ సత్యసాయి జయంతి వేడుకల్లో మంత్రి నారా లోకేశ్

బాబా జీవితం లక్షలాది మందికి ప్రేరణగా నిలుస్తోందని వ్యాఖ్య

శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సేవలను కొనియాడిన మంత్రి

మనుషుల్లో ప్రేమ ఉన్నంతవరకు బాబా మనమధ్యే ఉంటారని వ్యాఖ్య

ప్రశాంతి నిలయం ప్రశాంతతకు ఆలయమన్న మంత్రి

### పేదలకు ప్రేమతో సాయం చేయాలన్న బాబా

# మాటలే నాకు స్ఫూర్తి

**సత్యసాయి మార్గాన్ని అందరూ ఆచరించాలి**

**బాబా నన్ను బంగారూ అని పిలిచినట్లుంటుంది**

**సత్యసాయి సంస్థలు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నాయి**

పేదలకు ప్రేమతో సహాయం అందించాలన్న బాబా మాటలే తనకు స్ఫూర్తి అని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలో మంత్రి మాట్లాడుతూ.. సత్యసాయి సంస్థలు విలువలతో మిగతా 2లో

**"భగవాన్ చెప్పినట్లుగా పిల్లలకు చిన్నప్పటి నుంచే నైతిక విలువలు నేర్పడం నా ధ్యేయం. మనుషుల్లో ఆయన దేవుడిని చూశారు. ప్రేమతో ప్రపంచాన్ని గెలిచారు. సేవతో ప్రజలకు దేవుడయ్యారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చూపిన మార్గాన్ని అందరూ ఆచరించాలి.**



## చెవిరెడ్డి కుటుంబ ఆస్తుల జప్తు... ఏపీ ప్రభుత్వం సంచలన ఆదేశాలు



- మద్యం కుంభకోణంలో చెవిరెడ్డి కుటుంబ ఆస్తుల జప్తునకు ఆదేశం
- చెవిరెడ్డి, ఆయన కుమారులు, బంధువుల పేరిట ఉన్న ఆస్తులపై చర్యలు
- రూ. 54.87 కోట్ల నల్లధనం లావాదేవీలు జరిపినట్లు సిట్ గుర్తింపు
- తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని ఆస్తులు జప్తు
- సిట్ విజ్ఞప్తి మేరకు హోం శాఖ కీలక ఉత్తర్వులు జారీ

ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మిగతా 2లో

## 'ఏఐ'పై సుందర్ పిచాయ్ కీలక వ్యాఖ్యలు

ఏఐలో పెట్టుబడులు పెరగడంలో హేతుబద్ధత లేదన్న సుందర్ పిచాయ్

వాస్తవానికి ఏ కంపెనీ కూడా ఏఐ ప్రభావాన్ని తట్టుకోలేదని వ్యాఖ్య




కృత్రిమ మేధ (ఏఐ) అంశంపై గూగుల్ మాతృసంస్థ అల్ఫాబెట్ సీఈవో సుందర్ పిచాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏఐ బుడగ పగిలితే ప్రతి కంపెనీపై ఆ ప్రభావం మిగతా 2లో

## అమెరికాలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడతాం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌ను గట్టిగా వెనకేసుకొచ్చారు.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌ను గట్టిగా వెనకేసుకొచ్చారు. వాషింగ్టన్ పోస్ట్ జర్నలిస్ట్ జమాల్ ఖషోగ్గి మిగతా 2లో

## గ్రామీ అవార్డులకు నామినేట్ అయిన దలైలామా

నోబెల్ బహుమతి గ్రహీత దలైలామా.. తొట్టతొలి సారి గ్రామీ అవార్డులకు నామినేట్ అయ్యారు.



ధర్మశాల: నోబెల్ బహుమతి గ్రహీత దలైలామా.. తొట్టతొలి సారి గ్రామీ అవార్డులకు నామినేట్ అయ్యారు. ఆధ్యాత్మిక ప్రవచనాలకు చెందిన దలైలామా ఆల్బమ్ ఆ పోటీలో ఉన్నది. మిగతా 2లో

## 'దొంగ ఓట్లతో గెలిచారు'




- హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు పాడి కౌశిక్ రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.
- ఈ తరుణంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.
- ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలపై ఆయన సంచలన ఆరోపణలు చేశారు.

హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు పాడి కౌశిక్ రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ తరుణంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలపై ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ?"జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ దొంగ ఓట్లతో గెలిచారు. వారు 22 వేల దొంగ ఓట్లు వేయించుకున్నారు. మిగతా 2లో

ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోంది

దేశానికి పెద్దన్నగా నరేంద్ర మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి: రేవంత్ రెడ్డి

తెలంగాణ ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరిన ముఖ్యమంత్రి

ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం భారతదేశమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

వికసిత్ భారత్ 2047 అనుగుణంగా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా దేశాన్ని తీర్చిదిద్దాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

హైదరాబాద్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ని కోరారు.

వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన అనుమతులు వేగంగా జారీ చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

బోధన, అభ్యాసం, పరిశోధనలను మెరుగుపరచడానికి ఐడీఈఏ అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేస్తుంది.

తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి తమప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.

### తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా

# మార్చడమే నా లక్ష్యం

**అనుమతులు వేగంగా జారీ చేయాలి**

**ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలి**

**భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి కృషి**

**అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో కీలక ఒప్పందం**



రాష్ట్రంలో డ్రై పోర్టు ఏర్పాటు చేయాలనే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వివరించారు. తమ పోటీ ఇతర రాష్ట్రాల నగరాలతో కాదని.. తమ పోటీ సింగపూర్, టోక్యో, న్యూయార్క్ నగరాలతో ఉంటుందని.. ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం భారతదేశమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్ 2047 అనుగుణంగా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా దేశాన్ని తీర్చిదిద్దాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ని కోరారు. మిగతా 2లో

## నక్సలైట్లు అడవుల్లో చస్తుంటే అర్బన్ నక్సల్స్ పదవులు అనుభవిస్తున్నారు



- అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో జల్సా చేస్తున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు.
- వారిని చూసి మోసపోవద్దంటూ ప్రజలకు ఆయన స్పష్టం చేశారు.
- వేములవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారని అర్బన్ నక్సల్స్‌పై నిప్పులు చెరిగారు.

అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో జల్సా చేస్తున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. వారిని చూసి మోసపోవద్దంటూ మిగతా 2లో

### ఆ కేంద్ర పథకానికి సత్యసాయి బాబానే

# అంకురార్పణ చేశారు: పవన్


**జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు సిద్ధం: జనసేన**

గ్రేటర్ ఎన్నికలపై జనసేన ఫోకస్

పోటీకి సిద్ధమన్న గ్రేటర్ హైదరాబాద్ జనసేన అధ్యక్షుడు రాజలింగం


కూకట్‌పల్లిలో పార్టీ నేతలతో కీలక సమావేశం

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ సిద్ధంగా ఉందని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజలింగం స్పష్టం చేశారు.



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ సిద్ధంగా ఉందని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజలింగం స్పష్టం చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గానికి మిగతా 2లో

## ఆధునిక, సమగ్ర, భవిష్యత్ కు సిద్ధమయ్యే తెలంగాణను నిర్మిద్దాం



రాష్ట్ర ప్రభుత్వం 2047 తెలంగాణ రైజింగ్ ఉత్సవాలను పెద్ద ఎత్తున డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

అన్ని రకాల పాలసీలను ప్రకటిస్తామని ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం 2047 తెలంగాణ రైజింగ్ ఉత్సవాలను పెద్ద ఎత్తున డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మిగతా 2లో


### అయ్యో చంద్రబాబు, జగన్ గారు...

# మీ MOU లతో మాకు నమ్మకం లేదు

**MOUలో 10 శాతం కూడా అమలైంది లేదు**

CII సమ్మిట్ పేరుతో చంద్రబాబు కొడుతున్నది డబ్బా అని, విజన్ లేదని, పట్టుదల అంతకన్నా లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు.

17 నెలల కాలంలో 20 లక్షల ఉద్యోగాలు వచ్చేశాయని చేస్తున్నది హంగామా అని ఆమె ఎద్దేవా చేశారు.



CII సమ్మిట్ పేరుతో చంద్రబాబు కొడుతున్నది డబ్బా అని, విజన్ లేదని, పట్టుదల అంతకన్నా లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. విజయవాడ పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మిగతా 2లో

## 'ఏఐ'పై సుందర్ పిచాయ్ కీలక వ్యాఖ్యలు

ఉంటుందని హెచ్చరించారు. ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై పెట్టుబడులు పెరుగుతున్నాయని, ఇదో అసాధారణ సందర్భమని, ప్రస్తుతం కొనసాగుతున్న 'ఏఐ' బూమ్‌లో హేతుబద్ధత లేదని అన్నారు.ఒకవేళ ఏఐ విస్ఫోటనం చెందితే దాని ప్రభావం అంతటా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ విస్ఫోటనాన్ని ఎదుర్కొనే స్థితిలో గూగుల్ సంస్థ ఉందా? అని అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ, ఆ తుఫాన్‌ను తమ కంపెనీ తట్టుకుటుందని, కానీ ఏదైనా సాధ్యమే అని ఆయన అన్నారు. వాస్తవానికి ఏ కంపెనీ కూడా ఏఐ ప్రభావానికి లోనుకాకుండా ఉండలేదని అన్నారు.ఆ జాబితాలో తమ సంస్థ కూడా ఉందని సుందర్ పిచాయ్ అన్నారు. చాట్‌జీపీటీ, ఓపెన్‌ఏఐతో పోటీ ఉన్న నేపథ్యంలో ఆల్ఫాబెట్‌కు పెట్టుబడులు రెట్టింపు అయినట్లు చెప్పారు. ఏఐకి చెందిన సూపర్ చిప్స్‌ను ఆల్ఫా సంస్థ డెవలప్ చేస్తోందని తెలిపారు. ఏఐ చెప్పే ప్రతి విషయాన్ని గుడ్డిగా నమ్మకూడదని అన్నారు.

## అమెరికాలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడతాం

హత్య కేసులో సౌదీ యువరాజు పాత్ర లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో సొంత దేశ నిఘా వర్గాల నివేదికను సైతం పక్కనపెట్టి, వైట్‌హౌస్‌లో యువరాజుకు మద్దతుగా మాట్లాడారు. ఈ వ్యవహారంపై ప్రశ్నించిన ఓ జర్నలిస్టుపై ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ వైట్‌హౌస్ పర్యటన సందర్భంగా ఓవల్ ఆఫీస్‌లో సమావేశం జరిగింది. ఈ క్రమంలో ఏబీసీ న్యూస్ రిపోర్టర్ ఒకరు ఖషోగ్గి హత్య గురించి ప్రశ్నించారు. అమెరికా నిఘా సంస్థలే యువరాజు పాత్ర ఉందని నిర్ధారించాక, ఆయన్ను ఎలా నమ్మాలని అడిగారు. దీంతో ట్రంప్ వెంటనే కల్పించుకుని "ఫేక్ న్యూస్" అంటూ విరుచుకుపడ్డారు. "మీరు ప్రస్తావిస్తున్న వ్యక్తి (ఖషోగ్గి) చాలా వివాదాస్పదుడు. ఆయన్ను చాలా మంది ఇష్టపడరు. ఏదేమైనా, ఈ హత్య గురించి యువరాజుకు ఏమీ తెలియదు. మా అతిథిని ఇలాంటి ప్రశ్నలతో ఇబ్బంది పెట్టొద్దు" అని వ్యాఖ్యానించారు.

## గ్రామీ అవార్డులకు నామినేట్ అయిన దలైలామా

ద రిఫ్లెక్సన్స్ ఆఫ్ హిజ్ హెూలీనెస్ ద దలైలామా అన్న టైటిల్‌తో ఉన్న ఆల్బమ్ గ్రామీలకు పోటీపడుతున్నది. 90 ఏళ్ల వయసులో దలైలామా ఆ అవార్డుకు నామినేట్ కావడం ఓ మైలురాయిగా భావిస్తున్నారు.బెస్ట్ ఆడియో బుక్, నారేషన్, స్టోరీ టెల్లింగ్ రికార్డింగ్ కేటగిరీల్లో దలైలామా ప్రవచనాల ఆడియో పోటీపడుతున్నది. 2026 ఫిబ్రవరి 1న లాస్ ఏంజిల్స్‌లో 68వ గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం జరగనున్నది. కరుణ, ఆత్మ శాంతి, భావోద్వేగాల గురించి దలైలామా చేసిన ప్రసంగాలకు.. సరోద్ వాయిద్యకారుడు అంజద్ అలీ ఖాన్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ అందించారు. అంజద్ కుమారుడు అమన్ అలీ బంగాష్, అయ్యాన్ అలీ బంగాష్ కూడా మ్యూజిక్ కంపోజ్ చేశారు.దలైలామా ఆల్బమ్ కోసం అంతర్జాతీయ కళాకారులు ఆండ్రా డే, మ్యాగీ రోజర్స్, టోనీ సుకార్, టెడ్ నాష్, దేబీ నోవా, రూఫస్ వెయిన్‌రైట్ పనిచేశారు. ఈ ఆల్బమ్‌ను గ్రామీ అవార్డు విజేత కబీర్ సెహగల్ ప్రొడ్యూస్ చేశారు. దలైలామాకు ప్రతిష్టాత్మక గుర్తింపు రావడం సంతోషకరమని అంజద్ అలీ ఖాన్ పేర్కొన్నారు.

## 'దొంగ ఓట్లతో గెలిచారు'

పోలీసులు, అధికారులు వారే అయి ఉండటంతో వారే ఓట్లేసుకున్నారు,'' అని కౌశిక్ రెడ్డి ఆరోపించారుతాను నిరసన తెలపడానికి ప్రయత్నించగా పోలీసులు తనను అదుపులోకి తీసుకుని స్టేషన్‌లో ఉంచారని ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో తమ పార్టీకి 70 నుంచి 75 వేల ఓట్లు పడ్డాయని, తమ ఓటు బ్యాంకుకు ఎలాంటి నష్టం కలగలేదని ఆయన స్పష్టం చేశారు. ?అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కౌశిక్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలోనే గ్రామ పంచాయతీల్లో ట్రాక్టర్లు, డంపింగ్ యార్డులు, స్మశాన వాటికల వంటి పనులు జరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో ఒక్క పని కూడా చేయలేదని ఆరోపించారు.

### నక్సలైట్లు అడవుల్లో చస్తుంటే అర్బన్ నక్సల్స్ పదవులు అనుభవిస్తున్నారు

ప్రజలకు ఆయన స్పష్టం చేశారు. వేములవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారని అర్బన్ నక్సల్స్‌పై నిప్పులు చెరిగారు. వారి మాటలు నమ్మి అమాయక,పేద ప్రజలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేకుండా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల మరణాలకు అర్బన్ నక్సల్స్ కారకులని తెలిపారు. నక్సల్స్‌కు సపోర్ట్ చేసిన అర్బన్ నక్సల్స్ ద్రోహులని అభివర్ణించారు. తక్షణమే తుపాకీ వీడి జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. మరో 4 నెలల గడువు మాత్రమే ఉదంటూ ఈ సందర్భంగా మావోయిస్టులకు ఆయన గుర్తు చేశారు. వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ తూర్పు గోదావరి జిల్లాలోని రంప చోడవరం ఏజెన్సీ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది.

### చర్చలకు సిద్ధమన్నా చంపేస్తారా?: మారేడుమిల్లి ఘటనపై సీపీఐ రామకృష్ణ

ఆరుగురిని ఎన్‌కౌంటర్ చేయడం దుర్మార్గమని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వంతో చర్చలకు సిద్ధంగా ఉన్నామని మావోయిస్టులు ప్రకటించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం వారిపై దమనకాండ కొనసాగించడం దారుణమని ఆయన బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు.ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలి కానీ, ఎన్‌కౌంటర్ల పేరుతో మావోయిస్టులను నిర్దాక్షిణ్యంగా హతమార్చడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని రామకృష్ణ స్పష్టం చేశారు. ఆంధ్ర-తెలంగాణ సరిహద్దుల్లో జరిగిన ఈ కాల్పుల ఘటనపై వెంటనే న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా హింసాత్మక విధానాలను విడనాడాలని రామకృష్ణ హితవు పలికారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగంగా మావోయిస్టులతో చర్చలు జరిపి, సమస్యకు శాంతియుత పరిష్కారం కనుగొనాలని సీపీఐ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## చెవిరెడ్డి కుటుంబ ఆస్తుల జప్తు... ఏపీ ప్రభుత్వం సంచలన ఆదేశాలు

ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులను జప్తు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) చేసిన సిఫార్సులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు ఆయన కుమారులు మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి, కేవీఎస్ ఇన్‌ఫ్రా ఎండీ చెవిరెడ్డి లక్ష్మి పేరిట ఉన్న చర, స్థిరాస్తులన్నింటినీ జప్తు చేయాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని భూములు, ఇతర ఆస్తులు ఈ జాబితాలో ఉన్నాయి. మద్యం కుంభకోణం ద్వారా చెవిరెడ్డి కుటుంబం అక్రమ మార్గాల్లో భారీగా ఆస్తులు కూడబెట్టిందని సిట్ తన విచారణలో గుర్తించింది.సుమారు రూ. 54.87 కోట్ల నల్లధనాన్ని అధికార అండతో భూ లావాదేవీల ద్వారా మళ్లించినట్టు సిట్ నిర్ధారించింది. ఈ మేరకు సిట్ చేసిన విజ్ఞప్తి ఆధారంగా హెూం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ అవినీతి నిరోధక చట్టం కింద ఈ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి చర్యలు చేపట్టాలని డీజీపీని ప్రభుత్వం ఆదేశించింది. వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి బిగ్ షాక్ తగిలింది. ఆయన ఆస్తుల అటాచ్‌మెంట్ కు ప్రభుత్వం అనుమతించింది.లిక్కర్ స్కాం కేసులో చెవిరెడ్డి నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. అయితే చెవిరెడ్డి అక్రమంగా ఆస్తులు సంపాదించినట్లు సిట్ గుర్తించింది. రూ. 63 కోట్లకు పైగా అక్రమంగా కూడబెట్టినట్లు ప్రభుత్వానికి సిట్ నివేదించింది. ఈ మేరకు చెవిరెడ్డి ఆస్తుల అటాచ్‌మెంట్‌కు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది.

## అది నాకు గోల్డెన్ మూమెంట్: సచిన్

పుట్టపర్తిలో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌హాజరై మాట్లాడారు. సత్యసాయి బాబాతో తనకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. సత్యసాయి తనకి ఓ పుస్తకం పంపారని.. అదే జీవితంలో గోల్డెన్ మూమెంట్ అని చెప్పుకొచ్చారు.'ప్రజలను జడ్జ్ చేయొద్దు.. వారిని అర్థం చేసుకోవాలి అని సత్యాసాయి నాకు చెప్పారు. దీని వల్ల చాలా సమస్యలు మన దరికి రావని సూచించారు. 2011 ప్రపంచ కప్‌లో నేను ఆడుతున్నప్పుడు నా మది నిండా ఎన్నో భావోద్వేగాలు ఉండేవి. ఎందుకంటే అదే నా చివరి వరల్డ్ కప్. అప్పుడు నేను బెంగళూరులో ఉన్నా. ఆ సమయంలో బాబా పంపిన ఓ పుస్తకం నా దగ్గరికి వచ్చింది. ఆ వెంటనే నా ముఖంలో తెలియని ఆనందం. నా జీవితంలో అదే నాకు గోల్డెన్ మూమెంట్ అనిపించింది' అని సచిన్ ఆ రోజులను గుర్తు చేసుకున్నారు.

## కవిత అరెస్ట్

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. సింగరేణి సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించడంతోపాటు మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాంపల్లిలోని సింగరేణి భవన్‌ను కల్వకుంట్ల కవితతోపాటు ఆ సంస్థ నేతలు, హెచ్ఎంఎస్ నాయకులు ప్రయత్నించారు. వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఇరు వైపులా తోపులాట చోటు చేసుకుంది. స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కల్వకుంట్ల కవితతోపాటు పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. అంతకుముందు జాగృతి అధ్యక్షురాలు కవిత ఆటోలో సింగరేణి భవన్‌కు చేరుకున్నారు.బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన కవిత.. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలిగా కల్వకుంట్ల కవిత.. ప్రజా సమస్యలపై గళం విప్పుతున్నారు. అందుకోసం జనం బాట కార్యక్రమాన్ని ఆమె ఎంచుకున్నారు. నవంబర్ 17వ తేదీ సోమవారం.. సత్తుపల్లిలోని సింగరేణి ఉపరితల బొగ్గు గనులను సందర్శించారు ఈ సంస్థలో డిపెండింగ్ ఉద్యోగాలనూ కాపాడుకోలేని పరిస్థితిలో ఉందన్నారు. మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి 54 మందిని ఎంపిక చేస్తే.. ముగ్గురిని మాత్రమే తీసుకుని మిగతా 51 మందిని రద్దు చేశారని విమర్శించారు.

# తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చడమే నా లక్ష్యం

వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన అనుమతులు వేగంగా జారీ చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. లో అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్టర్స్ రీజనల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్, గోదావరి జలాల తరలింపు, మూసీ ప్రక్షాళనతో పాటు వివిధ అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని సూచించారు. రాబోయే ఏడాదిలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను హైదరాబాద్ నగరంలో తీసుకురావాలని ప్రణాళికలు వేస్తున్నామని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేయబోతున్నామని తెలిపారు. 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా, 2047 నాటికి మూడో ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దే లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని చెప్పుకొచ్చారు. దేశ ఎకానమీలో 10 శాతం ఎకానమీని తెలంగాణ నుంచి అందించాలని భావిస్తున్నామని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.హైదరాబాద్ నగర అభివృద్ధితో పాటు తాము భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో డ్రై పోర్టు ఏర్పాటు చేయాలనే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వివరించారు. తమ పోటీ ఇతర రాష్ట్రాల నగరాలతో కాదని.. తమ పోటీ సింగపూర్, టోక్యో, న్యూయార్క్ నగరాలతో ఉంటుందని.. ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ ఏర్పాటుకు కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్‌తో అవగాహన ఒప్పందాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కుదుర్చుకుంది. ఈ అవగాహన ఒప్పందంతో ప్రముఖ డిజిటల్ విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందనుంది అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ. బోధన, అభ్యాసం, పరిశోధనలను మెరుగుపరచడానికి ఐడీఈఏ అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేస్తుంది. టెక్నాలజీ ద్వారా నాణ్యమైన విద్యను అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అందించనుంది.తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి తమప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలోని యూనివర్సిటీలను బలోపేతం చేయడంతో పాటు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఒక నాలెడ్జ్ హబ్‌గా తీర్చి దిద్దేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఓఎల్ అధ్యక్షుడు పీటర్ స్కాట్‌కు వివరించారు ముఖ్యమంత్రి. ఈ సమావేశంలో కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు అండ్ సీఈవో పీటర్ స్కాట్ , ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఘంటా చక్రపాణి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హెూటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరారు.ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకమవుతుందని అన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు ఇక్కడ మరో కొత్త నగరాన్ని నిర్మించాలని చూస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని, మిగతా సమయాల్లో పరస్పరం సహకారంతో అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు.ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు మోదీ నేతృత్వంలోని కేంద్రం కృషి చేస్తోందని, ఈ క్రమంలో కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందని అన్నారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. కేంద్రం 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని నిర్దేశించుకుందని, అందులో తెలంగాణ వాటా 10 శాతంగా ఉండాలని భావిస్తున్నట్లు చెప్పారు.జీడీపీలో ప్రధానంగా 5 మెట్రోపాలిటన్ నగరాలైన ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకంగా ఉన్నాయని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ఆర్ఆర్ఆర్, మూసీ అభివృద్ధికి కేంద్రం సహకారం ఉండాలని కోరారు. మోదీ గుజరాత్ మోడల్ రూపొందించినట్లే తాము తెలంగాణ మోడల్ తీసుకువచ్చామని, కాబట్టి తన రాష్ట్రానికి ఇచ్చిన సహకారం తమకూ ఇవ్వాలని అన్నారు. మోదీ సబర్మతి ప్రక్షాళన చేసినట్లుగా తాము మూసీని చేస్తున్నామని అన్నారు.

# పేదలకు ప్రేమతో సాయం చేయాలన్న బాబా మాటలే నాకు స్ఫూర్తి

కూడిన విద్యను అందించడం ద్వారా యువ హృదయాల జీవిత లక్ష్యాన్ని సాకారం చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థుల్లో సమాజం పట్ల బాధ్యత, విలువలను పెంపొందించే అభ్యాస సంస్థలుగా ఇవి సేవలందిస్తున్నాయని చెప్పారు.సురక్షిత తాగునీటి ప్రాజెక్టులను పట్టణాలు, గ్రామాలు, మారుమూల గిరిజన ప్రాంతాలకు అనుసంధానించి ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తూ వాస్తవ ప్రగతిని సాధిస్తున్నాయని కొనియాడారు. నేటి యువత సాంకేతికత-కరుణ, ఆవిష్కరణ-సానుభూతి కలయికతో కూడిన లక్షణాలు కలిగి ఉండాలని ఆయన సూచించారు. నేర్చుకునే విద్య, ఆరోగ్యం, తాగునీరు, నైపుణ్యం, గ్రామీణాభివృద్ధిలో వాస్తవ సవాళ్లను పరిష్కరించేలా ఉండాలని మంత్రి చెప్పారు. ప్రభుత్వ పాలనలో వివిధ విభాగాలు, వ్యాపారం, సైన్స్, స్టార్టప్ లకు నేడు నైతిక మేథస్సు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

పిల్లలకు నైతిక విలువలు నేర్పాలి..

"భగవాన్ చెప్పినట్లుగా పిల్లలకు చిన్నప్పటి నుంచే నైతిక విలువలు నేర్పడం నా ధ్యేయం. మనుషుల్లో ఆయన దేవుడిని చూశారు. ప్రేమతో ప్రపంచాన్ని గెలిచారు. సేవతో ప్రజలకు దేవుడయ్యారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చూపిన మార్గాన్ని అందరూ ఆచరించాలి. కుల, మత, ప్రాంతీయ విభజనలు వద్దు. పేదలకు సాయం చేయాలి. సత్యం మాట్లాడండి. భగవాన్ శతజయంతి సందర్భంగా మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి ఇదే. భగవాన్ సత్యసాయి పేరుతో రూ.100 నాణేలు, పోస్టల్ స్టాంపులు విడుదల చేస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఏపీ ప్రజల తరఫున, సత్యసాయి భక్తుల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నా" అని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.ఓ మారుమూల గ్రామంలో పుట్టిన ఒక దైవిక లక్ష్యం నేడు ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మికత, సేవకు ప్రతిరూపంగా విరాజిల్లుతోందని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా ప్రశాంతి నిలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ వేడుకలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ..బాబా జీవితం ఖండాలు, సంస్కృతులు, విశ్వాసాలు, వయసుతో సంబంధంలేకుండా లక్షలాది మందికి ప్రేరణగా నిలుస్తోందని అన్నారు. బాబా బోధనలు ప్రపంచ ప్రేమ, సమత, స్వార్థరహిత సేవను నిర్వచిస్తూ ప్రతి మనిషికి సందేశం అందిస్తున్నాయని చెప్పారు. భగవాన్ చూపిన పవిత్ర మార్గాన్ని అనుసరిస్తూ, శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్, శ్రీ సత్య సాయి సేవా సంస్థలు సమాజానికి విశేషమైన సేవలను అందిస్తున్నాయని మంత్రి లోకేశ్ కొనియాడారు.బాబా చూపిన కరుణను మార్గదర్శకంగా తీసుకొని ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆరోగ్య సంరక్షణను అందిస్తున్నారని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ ద్వారా కీలకమైన శస్త్రచికిత్సలు చేస్తూ లక్షలాది మందికి పునర్జన్మ అందిస్తున్నారని మంత్రి లోకేశ్ తెలిపారు.ప్రశాంతి నిలయం ప్రశాంతతకు ఆలయమని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. పుట్టపర్తికి వచ్చిన ప్రతిసారీ బాబా తనను బంగారూ అని పిలిచినట్లు అనిపిస్తుందని చెప్పారు. మనుషుల్లో ప్రేమ ఉన్నంత వరకు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మన మధ్యలోనే ఉంటారని అన్నారు. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా ప్రశాంతి నిలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్, బాలీవుడ్ నటి ఐశ్వర్యరాయ్ బచ్చన్, పలువురు రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు.బాబా శతజయంతి కేవలం ఓ వేడుక కాదని, ఇది లోతైన, దైవిక కృతజ్ఞతా క్షణమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ప్రేమ, సేవ, శాశ్వతమైన విలువల ద్వారా మానవాళిని మార్చిన వందేళ్ల పవిత్ర ప్రయాణమని అన్నారు. ఈ సందర్భంగా భగవాన్ శ్రీ సత్య సాయిబాబా చారిత్రాత్మక శతాబ్ది ఉత్సవాల నిర్వాహకులకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని చెప్పారు."భగవాన్ చెప్పినట్లు.. సేవే కులం, సమానత్వమే మతం. ప్రార్థించే పెదవుల కన్నా సాయంచేసే చేతులు పవిత్రమైనవి. సత్యసాయి చూపించిన మార్గం అందరినీ ప్రేమించు - అందరికి సేవ చేయి.

# ఆ కేంద్ర పథకానికి సత్యసాయి బాబానే అంకురార్పణ చేశారు: పవన్

చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కేపీహెచ్‌బీలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్ మాట్లాడుతూ, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై నాయకులు దృష్టి సారించాలన్నారు. కార్యకర్తల సమీకరణ ద్వారా పార్టీని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. జీహెచ్ఎంసీ ఎన్నికలను ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్, వీర మహిళ చైర్మన్ కావ్య, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సత్యసాయి గొప్పదనం గురించి మన భారతీయులకంటే విదేశీయులకే ఎక్కువ తెలుసని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. చైనీయులు ఆయన చిత్రపటాన్ని, విగ్రహాన్ని పూజా మందిరంలో పెట్టుకుని ఆరాధించేవారని చెప్పారు.గతంలో ఓ ప్రముఖ హాలీవుడ్ డైరెక్టర్ సత్యసాయి దర్శనం కావాలని తన సోదరుడు చిరంజీవికి కాల్ చేశాడని, అది విని ఆశ్చర్యపోయానని చెప్పారు. ఒకరి గొప్పతనం ఒకరి తేజస్సు గురించి విదేశాలకు ఎలా తెలిసిందని అనుకునేవాడినని అన్నారు.కరువు ప్రాంతమైన అనంతపురంలో పుట్టిన సాయిబాబా సురక్షిత మంచినీరు అందించి ప్రజల దాహార్తిని తీర్చారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రం చేపట్టిన జల్ జీవన్ మిషన్ కు అంకురార్పణ చేసింది భగవాన్ సత్యసాయి బాబానే అని చెప్పారు. అనంతపురం లాంటి వెనకబడిన జిల్లానే సత్యసాయి తాను పుట్టడానికి ఎంచుకున్నారని కొనియాడారు. ఆయన జన్మించడం ద్వారా జిల్లాకు విదేశీయులు సైతం వచ్చారని అన్నారు. సత్యసాయి ద్వారా ఎంతోమంది ప్రభావితం అయ్యారని అన్నారు. ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి సైతం తనకు సెలవు ఉన్నప్పుడు పుట్టపర్తికి వచ్చి సేవ చేస్తారని చెప్పారు. సచిన్ లాంటి వ్యక్తి సత్యసాయి బాబా భోధనలకు ప్రభావితం అయ్యారని అన్నారు.జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ సిద్ధంగా ఉందని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజలింగం అన్నారు. ఈ మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కేపీహెచ్‌బీలో మంగళవారం సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్ హాజరై పార్టీ బలోపేతం, కార్యకర్తల సమీకరణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్, వీర మహిళ చైర్మన్ కావ్య, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి పాల్గొన్నారువినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మంగళవారం నాటికి 32,793 మంది రైతుల నుంచి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి, వారి ఖాతాల్లో రూ.560.48 కోట్లను జమ చేశామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 30 శాతం అధికమని ఆయన వెల్లడించారు. విజయవాడ రూరల్ కానూరులోని సివిల్ సప్లైస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ధాన్యం కొనుగోళ్ల పురోగతిని వివరించారు.రైతులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ, నిజాయతీగా కొనుగోళ్లు జరుపుతున్నామన్నారు. క్షేత్రస్థాయిలో దాదాపు 16,000 మంది సిబ్బంది ఈ ప్రక్రియలో నిమగ్నమై ఉన్నారని, జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి 1,81,885 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు జరిగిందని, ఈసారి ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం వల్లే కొనుగోళ్లు పెరిగాయని అన్నారు. ధాన్యం అమ్మిన వారిలో చిన్న, సన్నకారు రైతులతో పాటు 6,600 మంది కౌలు రైతులు కూడా ఉన్నారని వివరించారు.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని మంత్రి మనోహర్ తెలిపారు. ఈ ప్రక్రియను ఒక సవాలుగా తీసుకుని, దేశంలోనే తొలిసారిగా 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని గర్వంగా చెప్పారు. గుంటూరు జిల్లాకు చెందిన పత్తిపాటి సుబ్బారావు అనే రైతు ఖాతాలో 6 గంటల్లోనే రూ.2.08 లక్షలు, ఏలూరు జిల్లా భీమడోలుకు చెందిన నీలం త్రిమూర్తులు ఖాతాలో 5 గంటల్లోనే డబ్బులు జమ చేశామని ఉదాహరణగా పేర్కొన్నారు.సాంకేతికతను వినియోగిస్తూ రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. దేశంలోనే మొదటిసారిగా వాట్సాప్ ద్వారా రైతులు తమ ధాన్యాన్ని ఏ రోజు, ఏ మిల్లుకు అమ్మాలో వారే నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. 73373 59375 నంబర్‌కు 'హాయ్' అని సందేశం పంపితే, షెడ్యూల్ వివరాలు వాట్సాప్‌లోనే వస్తాయని, ఇప్పటివరకు 500 మంది రైతులు ఈ సేవలను వినియోగించుకున్నారని వివరించారు.రానున్న అల్పపీడన తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి మనోహర్ హామీ ఇచ్చారు.

# అయ్యా చంద్రబాబు, జగన్ గారు... మీ MOUలతో మాకు నమ్మకం లేదు

17 నెలల కాలంలో 20 లక్షల ఉద్యోగాలు వచ్చేశాయని చేస్తున్నది హంగామా అని ఆమె ఎద్దేవా చేశారు. 20 లక్షల కోట్ల పెట్టుబడులు అంటే సంతోష పడాలో.. నవ్వుకోవాలో అర్థం కాదన్నారు. రాష్ట్రం విడిపోయిన నాటి నుంచి ఇప్పటివరకూ MOUలు...పెట్టుబడులు పేరుతో జరుగుతున్నది మోసమేనన్నారు. 11 ఏళ్లుగా చెవుల్లో పూలు కాదు ఏకంగా క్యాలీఫ్లవర్లు పెట్టారని విమర్శించారు. చంద్రబాబు, జగన్ పెట్టుబడుల పేరుతో రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారని ఆరోపించారు. గత 11 ఏళ్లుగా జరిగిన MOU లు నాలుక గీసుకోడానికి కూడా పనికి రావని చెప్పారు. చంద్రబాబు 2014-19లో మూడు సమ్మిట్‌లు పెట్టారని, ఆసయంలో 1761 MOUలు కుదుర్చుకున్నారని గుర్తు చేశారు. 19 లక్షల కోట్లు పెట్టుబడులు అన్నారని, ఈ 1761 MOUలు... 19 లక్షల కోట్ల పెట్టుబడులతో 30 లక్షల ఉద్యోగాలు కల్పన అన్నారని, ఆ సమయంలో కనీసం 10 శాతం అయినా MOU లు గ్రౌండ్ అయ్యాయా ? అని ప్రశ్నించారు. 19 లక్షల కోట్ల పెట్టుబడులు ఎక్కడ పెట్టారని నిలదీశారు. 30 లక్షల ఉద్యోగాలుకల్పనలో ఎంతమందికి ఇచ్చారన్నారు. ఆ నాడు చంద్రబాబు చేసిన %మీఖ%లో 10 శాతం కూడా అమలు కాలేదని చెప్పారు. 10 పరిశ్రమలు స్థాపన జరిగింది లేదన్నారు.

జగన్ కూడా అంతే...

ఇక జగన్ కూడా MOU ల పేరుతో చేసింది మోసమే 2023లో విశాఖ వేదికగా జగన్ గ్లోబల్ సమ్మిట్ పెట్టారని, 387 MOUలు చేసుకున్నాని, 13 లక్షల కోట్ల పెట్టుబడులు అన్నారని షర్మిల గుర్తు చేశారు. ఆ సమ్మిట్ ద్వారా 6 లక్షల కోట్లు పెట్టుబడులు అని చెప్పారని, మొత్తం జగన్ 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు అని ఊదర గొట్టుకున్నారని విమర్శించారు. జగన్ 5 ఏళ్లలో చేసుకున్న MOUలో 10 శాతం కూడా అమలైంది లేదని తెలిపారు. ఇలా ఇద్దరు ముఖ్యమంత్రులు MOU లు...పెట్టుబడులు...ఉద్యోగాల పేరుతో రాజకీయాలు చేశారని షర్మిల మండిపడ్డారు. సమ్మిట్‌లు పెట్టినా... సంతకాలు పెట్టినా.. రియాలిటీలో రిఫ్లెక్ట్ అవ్వడం లేదన్నారు. చంద్రబాబు, జగన్ ఇద్దరి హయంలో చేసుకున్న పెట్టుబడులు వచ్చి ఉంటే రాష్ట్రం ఎప్పుడో అభివృద్ధి జరిగేదని షర్మిల వ్యాఖ్యానించారు. ఇద్దరి %మీఖ% లకు ఉద్యోగాలు వచ్చి ఉంటే నిరుద్యోగులు ఉండేవాళ్ళు కాదన్నారు. ఇప్పటికీ ఉద్యోగాలు లేక బయట రాష్ట్రాలకు వలసలు పోతున్నారని, మన యువత టిఫిన్ సెంటర్లలో పని చేసే గత్యంతరం ఉండేది కాదని వైఎస్ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆధునిక, సమగ్ర, భవిష్యత్ కు సిద్ధమయ్యే తెలంగాణను నిర్మిద్దాం

అన్ని రకాల పాలసీలను ప్రకటిస్తామని ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మంగళవారం బేగంపేటలో నిర్వహించిన బ్యాంకర్స్ 47వ త్రైమాషిక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా 13 శాతం జీడీపీ పెరుగుదల టార్గెట్ గా 2047 రోడ్ మ్యాప్ ను విడుదల చేయబోతున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం 10 శాతం చొప్పున పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన విద్యుత్తు సరఫరా లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్డు ఔటర్ రింగ్ రోడ్డును కలుపుతూ అనేక ఇండస్ట్రియల్ కారిడార్ల నిర్మాణం, మూసి పునర్జీవనం వంటి అంశాలను వివరించి ప్రపంచవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడిదారులను పెద్ద ఎత్తున ఆకర్షించబోతున్నామన్నారు .హైదరాబాద్ మహానగరం తో పాటు తెలంగాణ రాష్ట్రం వ్యూహాత్మకంగా, వాతావరణం, భాష, భూమి, తక్కువ ధరలకే నైపుణ్యంతో కూడిన మానవ వనరులు, బలమైన విద్యుత్ సరఫరా వ్యవస్థ వంటి అంశాలను వివరించి పెట్టుబడిదారులను ఆకర్షించినట్టు పేర్కొన్నారు. బ్యాంకర్లు కార్పొరేట్ సంస్థలతోపాటు స్వయం సహాయక సంఘాలు, సూక్ష్మ మధ్యతరహా, చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యం అంశాలపై ప్రధానంగా దృష్టి సారించిందని బ్యాంకర్లు సి ఎస్ ఆర్ నిధులను చీఫ్ సెక్రటరీ మొదలు కలెక్టర్ వరకు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నీ సంప్రదించి ఈ రంగాల్లో సిఎస్ఆర్ నిధులను ఖర్చు చేయాలని సూచించారు. విద్యను ప్రోత్సహించేందుకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు, డిజిటలైజ్ ఎడ్యుకేషన్ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. తెలంగాణ ఇప్పుడు కీలకమైన అభివృద్ధి దశలో ప్రవేశిస్తోంది, బ్యాంకింగ్ రంగం ముందు వరుసలో ఉండాలని బ్యాంకులు ఈ ఏడాది తొలి అర్ధభాగంలో 49.45 శాతం ప్రాధాన్య రంగ రుణాలను సాధించాయి. క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తి 130.18 శాతంగా ఉండటం తెలంగాణ ఆర్థిక ప్రయాణంపై ఉన్న విశ్వాసాన్ని స్పష్టంగా చూపిస్తుందన్నారు.వ్యవసాయ మౌలిక వసతుల నిధి కింద మంచి పురోగతి సాధించాం, కానీ ఇది ప్రారంభం మాత్రమే. తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిజంగా మార్పు చేయాలంటే పంట కోత తర్వాతి మౌలిక సదుపాయాలు, ప్రాసెసింగ్ యూనిట్లు, సూక్ష్మ పంట నీరు, మరియు అనుబంధ రంగాల్లో బ్యాంకు రుణాలను మరింతగా పెంచాలి అని బ్యాంకర్లకు సూచించారు. ప్రభుత్వం ఇప్పటికే పలు కీలక చర్యలు తీసుకుని రూ. 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, రైతు భరోసా, సాగునీటి ప్రాజెక్టులు, 24ఞ7 ఉచిత విద్యుత్. వీటికి మీ భాగస్వామ్యం కలిస్తే, మరింత ప్రతిఘటన శీలమైన, వాతావరణ మార్పులకు సిద్ధమైన వ్యవసాయ రంగాన్ని నిర్మించగలమని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్ ఆదాయాలను భద్రపర్చే ఫామ్ ఆయిల్ తో పాటు ఇతర విభిన్న పంటలకు బ్యాంకులు ఎక్కువ మద్దతు ఇవ్వాలని కోరారు. మహిళా సంఘాల సభ్యులు కేవలం లబ్ధిదారులు మాత్రమే కాదు వారు ఇప్పుడు వ్యాపారవేత్తలుగా, సంస్థల నాయకులుగా ఎదుగుతున్నారు. కొన్ని జిల్లాల్లో ఇంకా ఎస్?హెచ్?జీ రుణాలు తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడం లేదు, మహిళలు తమ ఆర్థిక కార్యకలాపాలను విస్తరించేందుకు ఎక్కువ పరిమితులు, వేగవంతమైన రీపీట్ ఫైనాన్స్ అందించాలి అన్నారు. ఎంఎస్ఎంఈలు తెలంగాణలో ఉపాధి, ఆవిష్కరణలకు వెన్నెముకగా నిలుస్తున్నాయి. ఇప్పటివరకు ఎంఎస్ఎంఈల కోసం ఏసీపీ లక్ష్యాలలో 50.23 శాతం సాధించిన ప్పటికీ, వర్కింగ్ క్యాపిటల్ కొరతలు, రుణాల ప్రక్రియలో ఆలస్యం అనేక సంస్థలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. సీజీటీఎంఎ స్ఈ, డిజిటల్ అసెస్‌మెంట్ పద్ధతులను మరింతగా వినియోగించి, క్లస్టర్ ఆధారిత రుణ వ్యూహాలను అనుసరించాలని పేర్కొన్నారు. భరోసాతో కూడిన, బలమైన ఎంఎస్ఎంఈ వ్యవస్థ వచ్చే దశాబ్దం తెలంగాణ రైజింగ్‌కు పునాది అని, 13 వేల కిలోమీటర్ల అంతర్గత రహదారుల నిర్మాణం జరుగుతోంది. దీనిని బ్యాంకులు ప్రాధాన్య రంగ రుణ అవకాశంగా చూడాలన్నారు. తెలంగాణ అభివృద్ధిలో తన నేతృత్వాన్ని కొనసాగించాలంటే బ్యాంకులు ఇక్కడ మరింత బలమైన పాత్ర వహించాలని సూచించారు.

## ముసురుమిల్లి పంచాయతీలో పౌష్టికాహార సేవ గర్భిణీ, బాలింతల ఆరోగ్యం కోసం శ్రీ సాయి పరబ్రహ్మ మిషన్ భద్రమైన చేయూత





**రంపచోడవరం, నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ముసురుమిల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాలలోసేబొర్నగూడెం, చిన్నబారంగి, పెద్దబారంగి, గిన్నేపల్లి, ముసురుమిల్లిఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ మహిళలు, బాలింతల ఆరోగ్య రక్షణకు శ్రీ సాయి పరబ్రహ్మ మిషన్ పెద్దస్థాయిలో పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించింది. మొత్తం 30 మందికి రూ.30,000 విలువైన పౌష్టికాహార కిట్లను బుధవారం అందజేశారు. ప్రతి కిట్‌లో 10 రకాల నిత్యావసర సామగ్రి, పాలు, పోషకాహార పదార్థాలు, అలాగే చలిని తగ్గించే దుప్పట్లును కూడా జత చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మిషన్ కన్వీనర్ కే. ఎస్. మూర్తి మాట్లాడుతూ "రక్తహీనతతో బాధపడే మహిళల సంఖ్య పెరుగుతోంది. పోషకాహార లోపం వల్ల తల్లి%-%శిశు ఆరోగ్యం ప్రభావితమవుతోంది. ఈ కార్యక్రమం ద్వారా వారికి అవసరమైన ఆహార భద్రతను అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. మహిళలు పోషకాహారం తీసుకోవడం ఎంతో అవసరమని, ఆరోగ్యంగా ఉండి శిశు ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ఈ సేవా కార్యక్రమంలో పద్మని, కే. బాపిరాజు, కే. కృష్ణదొర, అంగన్వాడీ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు. ముసురుమిల్లి పంచాయతీ ప్రాంతంలో తల్లి%-%శిశు సంక్షేమానికి మిషన్ చేస్తున్న ఈ సేవ ప్రజల ప్రశంసలు అందుకుంది.

## జనసేన పార్టీ నాయకుడు విన్నకోట సురేష్ పి 4 కమిటీ సభ్యులుగా నియామకం



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జనసేన పార్టీ నాయకుడు విన్నకోట సురేష్ ను పి 4 కమిటీ సభ్యులు గా ఎన్నికయ్యారు సందర్భంగా విన్నకోట సురేష్ నుజనసేన టిడిపి నాయకులుసన్మానించారు

## చింతూరులో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరమ్మ 108 వ జయంతి కార్యక్రమం..




**చింతూరు డివిజన్ న్యూస్ రిపోర్టర్ యర్రం కాశి నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు లో దివంగత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పేదల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించారని ఆమె సేవలు మరువలేవని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ అహ్మద్ అలీ ఈ కార్యక్రమంలో కొనియాడారు బుధవారం చింతూరులో ఇందిరాగాంధీ 108 వ జయంతిని ఘనంగా నిర్వహించినారు.పార్టీ శ్రేణులు ప్రజలు పెద్దమొత్తం లో హాజరయ్యారు చింతూరు సెంటర్లోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు అనంతరం బైక్ ర్యాలీగా చింతూరు ప్రభుత్వ ఏరియా హాస్పటల్ లోని రోగులకు పాలు, రొట్టె పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో సోడి కృష్ణమూర్తి ఎక్స్ ఎంపీటీసీ, అక్బర్, కన్నారావు సోయం, బొక్కిలి ప్రసాద్ ,ఎండి జోహార్ బొక్కిలి శ్రీరాములు, నరేష్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలు విజ్ఞాన బాండాగారాలు




**త్రిపురాంతకం నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని స్థానిక శాఖా గ్రంధాలయంలో బుధవారం గ్రంథపాలకులు జి. రామాంజి నాయక్ ఆధ్వర్యంలో 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి, ఈ సందర్భంగా ఆరో రోజు భారతదేశ మొదటి మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ మరియు స్వాతంత్ర్య సమరయోధురాలు ఝాన్సీలక్ష్మి బాయి జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిని ఒక్క త్రాటిపై నడిపిన ధీర వనిత ప్రపంచ దేశాలకే నాయకత్వం వహించిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని, శత్రువులను చెండాడే భద్రకాళి చేతిలో కత్తి ఉంటే శత్రువినాశి బ్రిటిష్ వాడి గుండెల్లో భయం పుట్టించిన కాలనేత్రి ఝాన్సీ లక్ష్మీ బాయి అని వారి దేశ సేవలను కొనియాడారు, అనంతరం మహిళా ఉపాధ్యాయురాలు జి. మాధవి, పి. సుధా రాణి, వి. కావ్య, సుకన్య, పి. హుస్సేనమ్మలకు గ్రంథపాలకుడు జి. రామాంజి నాయక్, సాహితీవేత్త, శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య, బి. అనిల్ కుమార్ చేతుల మీదగా ఘనంగా సన్మానించారు. తదంతరం మ్యూజికల్ చైర్, స్కిపింగ్ పోటీలు నిర్వహించారు, ఈ పోటీలలో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్ట్ సున్నిపెంటలో ఏ ఐ వై ఎఫ్ కమిటీ రద్దు




**శ్రీశైలం నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో ఏ ఐ వై ఎఫ్, జనరల్ బాడీ సమావేశం నిర్వహించిన ఏ ఐ వై ఎఫ్ మండల కార్యదర్శి మహేశ్? ఈ సమావేశంలో సిపిఐ,మండల కార్యదర్శి పి పులి రాజు,ఏ ఐ టియుసి, ప్రధాన కార్యదర్శి కే నాగిరెడ్డి ప్రకటనలో? తెలుపుతూ గత రెండు సంవత్సరములుగా శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో ఏఐవైఎఫ్, నూతన జిల్లా కమిటీ ఎన్నిక ప్రక్రియకు సంబంధించి నంద్యాల జిల్లా నాయకత్వం సహకరించడం లేదని తెలుపుతూ?అధ్యక్షుడు మల్లేష్ కార్యదర్శి మహేశ్ కోశాధికారి శ్రీనివాసులు రాజీనామాలు జనరల్ బాడీ కి సమర్పించడం జరిగింది?ఈ విషయంపై సమావేశంలో చర్చించి రాజీనామాలను ఆమోదించడం జరిగింది, ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా కొత్త కమిటీని ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నప్పటికీ, ప్రస్తుత జిల్లా నాయకత్వం ఈ ప్రక్రియకు సహకరించకుండా అడ్డంకులు సృష్టిస్తుందని? ఆయన ప్రకటనలో అని తెలిపారు, ఈ సందర్భంలో జిల్లా నాయకత్వం సహకారం లేకపోవడం వలన నూతన కమిటీ ఎన్నికకు సంబంధించిన కీలక సమావేశాలకు మరియు అంతర్గత చర్చలకు ప్రస్తుత జిల్లా నాయకత్వం సహకారం అందించడం లేదని ఆయనఅన్నారు?.జిల్లా ఏ ఐవై ఎఫ్,నాయకత్వం శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించి విధి విధానాల పై చర్చించి కొత్త కమిటీని ఏర్పాటుచేసేవరకు ఏఐవైఎఫ్అనే సంస్థను, శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ లోప్రస్తుతానికి పూర్తిగా రద్దు చేయడం జరిగినది అనిఈ పేరుతో ఎవరైనా కార్యక్రమాలు నిర్వహించరాదని సిపిఐ %ూ౯ఖీ% పార్టీగా ప్రజలకు అనేక అనుబంధ సంస్థలకు ఈ సందర్భంగా తెలియపరచడం జరుగుతోందని కార్యక్రమంలో సిపిఐ పార్టీ ఏఐటీయూసీ అనుబంధ సంఘాల,నాయకులు పాల్గొన్నారు అని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కె నాగిరెడ్డి తెలిపారు


# హిందూ ధర్మ పరిరక్షణే నా ధ్యేయం సేవాభావానికే నిలువెత్తు నిదర్శనం కంబాల శ్రీనివాసరావు

### కాపవరం శివాలయంలో ఘనంగా నిర్వహించిన అన్నసమారాధన లక్ష రూపాయల విరాళంతో సేవాస్ఫూర్తిని చాటిన కంబాల

**గోకవరం, నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా హిందూ ధర్మ పరిరక్షణ, ఆలయాల అభివృద్ధి, సేవా కార్యక్రమాల ప్రచారంలో ముందుంటానని విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. కోరుకొండ మండలం కాపవరం గ్రామంలోని శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి శివాలయం ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. క్రమంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు కంబాల శ్రీనివాసరావును బాణాసంచా కాల్పులు, పూల వర్షం, శంఖ నాదాలతో ఘనంగా ఆహ్వానించారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కమిటీ సభ్యులు శాలువాలతో, పూలమాలలతో ఆయనకు సత్కారం అందించారు. కార్యక్రమానికి తమవంతు సహకారంగా కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయల విరాళం ప్రకటించడం విశేషం.

**ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన**

"మనమందరం భారతీయులమన్న బంధాన్ని గుర్తుంచుకోవాలి. కులమతాలకు అతీతంగా అన్నదమ్ముల్లా, ఒకరికొకరు భరోసానిస్తూ కలిసికట్టుగా జీవించడం మన సంస్కృతి. ఆలయాల అభివృద్ధి, హిందూ ధర్మ పరిరక్షణ, గిరిజన ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలే నా ప్రాణప్రదాలు. రంపచోడవరం, రాజానగరం, జగ్గంపేట నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయలు సొంత నిధులతో సేవా



కార్యక్రమాలు చేపట్టాయిఇంకా కొనసాగిస్తాం" అని చెప్పారు. అన్నసమారాధనలో భక్తులు, గ్రామస్తులు భారీగా పాల్గొని భక్తి, సేవా శ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ పెద్దలు, యువతీ యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై సేవాతత్వాన్ని కొనియాడారు.కార్యక్రమంలో కాపవరం సర్పంచ్ జాజుల రాము, ఎంపీటీసీ సభ్యుడు కలచర్ల నాగు, నాయకులు చిన్నారావు, వెంకటేశ్వర్లు, పెద్దకాపు, కటకం చలం, దుర్గాచారి, సలాది వెంకటేశ్వరరావు, జాజుల తాతారావు, ఐళ్ల దుర్గారావు, శీలం దుర్గారావు, హరిబాబు, బాను, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్, బత్తిన వీరాంజనేయులు, చింతల కన్నారావు, పలకం శెట్టి శ్రీను, దేశాల నరేష్, తాటికొండ సురేష్, నందూరి దుర్గారావు, కాకర దుర్గారావు, మందపాటి సతీష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఐ.పోలవరంలో రైతుల అభ్యున్నతికి మరొక కీలక అడుగు గ్రామంలో కొత్త రైతు సేవా కేంద్రం ఆరంభం



అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు సమిష్టిగా ప్రారంభించిన కార్యక్రమం

**రంపచోడవరం, నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని ఐ.పోలవరంలో రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన రైతు సేవా



కేంద్రం మరియు పంట కొనుగోలు కేంద్రంను గురువారం గ్రామ ప్రజల సాక్షిగా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్థులు సమిష్టిగా రిబ్బన్ కట్ చేసి సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామీణ వాతావరణంలో ఉత్సాహభరితంగా జరిగిన ఈ కార్యక్రమం స్థానిక రైతులలో చక్కటి ఆశలను నింపింది. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత, ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, సర్పంచ్ కుంజం వెంకటలక్ష్మి, కంగాల మనోహర్ దొర, (మాజీ ఎంపీటీసీ) పండా రామకృష్ణ దొర, (మాజీ సర్పంచ్) కుంజం రామకృష్ణ దొర,(పిసా చట్టం ఉపాధ్యక్షులు) తదితర ప్రజాప్రతినిధులు కలిసి ఈ సేవా కేంద్రాన్ని ప్రారంభించి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. అగ్రికల్చర్ శాఖ నుండి వ్యవసాయ అధికారి ఏ.డి రామ్మోహన్ రావు, ఎ.ఓ లక్ష్మణ్, వంటి సిబ్బంది పాల్గొని రైతులకు అందుబాటులోకి రానున్న సౌకర్యాలు, పంట కొనుగోలు విధానాలు మరియు వ్యవసాయ సంబంధిత సేవలను వివరించారు.మరియు గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. కొత్త సేవా కేంద్రం ద్వారా విత్తనాలు, ఎరువులు, పంట రక్షణకు సంబంధించిన సాంకేతిక సూచనలు, నాణ్యమైన వ్యవసాయ మరియు పంట కొనుగోలు వంటి కీలక సేవలు గ్రామ రైతులకు ఒకేచోట లభించనున్నాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ, గ్రామ వ్యవసాయ వ్యవస్థకు ఇది పెద్ద బలం అవుతుందని పేర్కొన్నారు. సమిష్టిగా ప్రారంభించిన ఈ రైతు సేవా కేంద్రం, ఐ.పోలవరంలో వ్యవసాయ అభివృద్ధికి మరింత గతి తీసుకొస్తుందనే ఆశాభావం ప్రజల్లో నెలకొంది.

## ప్రజాసేవలో స్వతంత్ర అభ్యర్థి" బేరాలోవరాజు"

### పారిశుద్ధ్య కార్మికులు కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ



**గొలుగొండ అనకాపల్లి జిల్లా నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** మేజర్ పంచాయతీ ఏ ఎల్ పురం లో మాజీ పారిశుద్ధ్య కార్మికుడు పెదపూడి ఎర్నియ్య (రాజు) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని రానున్న పంచాయతీఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటి చేయనున్న యువకుడు నిస్వార్థ సేవకుడు ప్రజలు మన్ననలు పొందుతున్న బేరా లావరాజు ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించారు. బుధవారం ఎర్నియ్య కుటుంబ సభ్యులకు 25 కేజీలు బియ్యం కూరగాయలు, నూనె వంటి నిత్యవసర సరుకులు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బేరా లోవరాజు మాట్లాడుతూ ఏ ఎల్ పురం గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఆయన అన్నారు. తాను ప్రజా సేవకుడిగా ఎప్పుడు ప్రజాసేవ చేసేందుకు ముందు ఉంటానని బేరా లోవరాజు తెలిపారు. గ్రామంలో ఎటువంటి ప్రభుత్వ ప్రైవేటు ఉత్సవాలు జరిగిన ముందుండే స్వభావంగల వ్యక్తి బేరా లోవరాజు అని ఈ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు


## తెలుగుదేశం పార్టీ యువ నాయకులు




### నిజామ్ 20000 ఆర్థిక సాయం

**పిట్టల వాని పాలెం నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలం లోని చందోలు గ్రామం తెలుగు దేశం పార్టీ యువ నాయకులు నిజామ్ జుల్ఫా లాంఫా లో విద్యుదాఘాతంతో బాజీ బేగ్ పూరిల్లు పూర్తిగా దగ్ధం అయింది ఈ సంఘటనతో కట్టు బట్టలతో అన్నీ కోల్పోయిన కుటుంబానికి తినటానికి తిండి లేక ఉండటానికి గూడు లేక అనేక ఇబ్బందు లు పడుతున్నారువిషయం తెలుసుకున్న టీడీపీ యువ నాయకులు నిజామ్ బాధిత కుటుంబానికి20000ఆర్థిక సాయం చేసి భరోసా కలిపించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కష్టాలు తీర్చటమే నా జీవిత ఆశయం అన్నారు ఇలాంటి సంఘట జరగటం చాలా బాధాకరం అన్నారు సేవా తత్పరులు వీరి లాంటి వారికి సాయం చేయాలి అని సూచించారు ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలునాయకులు షేక్ బాజి అమీరా సలీం అన్వర్ బేగ్ గౌస్ బేగ్ జాకీర్ తాజూ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత ఆర్డినెన్స గవర్నర్ ఆమోదం...!!!





**తెలంగాణ నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉండకూడదన్న నిబంధనను ప్రభుత్వం ఇటీవల ఎత్తివేసింది.ఈ రూల్ను తొలగిస్తూ జారీ చేసిన ఆర్డినెన్స్కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలున్నా సర్పంచ్, వార్డ్ మెంబర్,ఎంపీటీసీ,జెడ్పీటీసి ఎన్నికల్లో పోటీ చేయొచ్చు. 1994లో ఉమ్మడి ఏపీలో జనాభా నియంత్రణ లక్ష్యంగా ఈ నిబంధన తీసుకొచ్చారు...

## అయ్యప్ప మహా పడిపూజకు 20 వేల రూపాయలు అందించిన : నీల లింగస్వామి...!!



**గట్టుప్పల్ మండలం నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** గట్టుప్పల్ మండల కేంద్రంలో ఈరోజు ప్రాచీన శివాలయంలో నిర్ణయించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజకు ప్రజాసేవకునవలె ముందుండి తన దృష్టికి వెళితే ఆ సమస్యను పరిష్కరించడం కోసం ప్రయత్నం చేస్తా అంటూ భరోసా ఇస్తున్న మన. జనసేవకును వలె నిలుస్తా అని చెప్పడం జరిగినది నీల లింగస్వామి వ్యాపారవేత గట్టుప్పల్ మండలం ప్రజలకు.. ధైర్యం చెబుతూ వారు అయ్యప్ప స్వామి మహా పడిపూజకు 20,116 రూపాయలను గురుస్వాములకు అందజేయడం జరిగినది అదేవిధంగా గట్టుప్పల్ మండలం ప్రజలకు మేలు చేసే అభివృద్ధి కార్యక్రమంలో తను కూడా ముందు ఉంటూ నడుస్తున్న వ్యక్తి...

## ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** చిత్రపటానికి మున్సిపల్ చైర్ మాజీ తాజా చైర్ పర్సన్ ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ. స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించి, భారత మహిళా శక్తిని, సాధికార కాంక్షను ప్రపంచానికి చాటిన ధీరవనిత ఝాన్సీ లక్ష్మీబాయి గారి జయంతి సందర్భంగా వారి దివ్య స్మృతికి ఘన నివాళు ర్పించారు. కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు,ఉర్దొండ రవి, పంపరి శ్రీనివాస్, శంకర్ రావు, చాట్ల వంశీ,సాయిబాబా,సలీం,గడ్డమీది మహేష్, మామిళ్ళ రమేష్,పిట్ల రాములు,రంగ రమేష్,నర్సోళ్ళ మహేష్, ఇమ్రాన్, కిరణ్,నిరంజన్,పందు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ తాజా మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో దివంగత భారతదేశపు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ. దేశ అభ్యున్నతి కోసం చేసిన అపూర్వ సేవలను దేశ నిర్మాణంలో ఆమె పాత్ర అమోఘమైందని..ప్రజల సంక్షేమమే ఆమె రాజకీయ జీవితం యొక్క ప్రధాన ధ్యేయమైందని అన్నారు. ఇందిరా గాంధీ నాయకత్వంలో జాతీయ భద్రత బలోపేతం కావడంతో పాటు, వ్యవసాయ రంగం సహా పలు కీలక రంగాల్లో భారతదేశం స్వావలంబన దిశగా అడుగులు వేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు,ఉర్దొండ రవి,పంపరి శ్రీనివాస్, శంకర్ రావు, చాట్ల వంశీ,సాయిబాబా, సలీం,గడ్డమీది మహేష్, మామిళ్ళ రమేష్,పిట్ల రాములు,రంగ రమేష్,నర్సోళ్ళ మహేష్, ఇమ్రాన్, కిరణ్, నిరంజన్,పందు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల అభ్యున్నతికి పాటుపడిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ

ఇందిరా గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలి

ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** స్వర్గీయ భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి , ఉక్కు మహిళా ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయం రెడ్ హౌస్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ అంజద్ అలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ , పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టి, నిరుపేదల అభ్యున్నతికి వెన్ను దన్నుగా నిలిచి, ఉక్కు మహిళగా పేరుగాంచారని గుర్తు చేసారు. గరీబీ హటావో అని నినదించి సీలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చి భూమిలేని నిరుపేదలకు సాగు భూమిని అందించి నిరుపేదల అభ్యున్నతికి పాటుబడ్డారని పేర్కొన్నారు. బ్యాంకులను జాతీయకరణ చేసి నిరుపేదలకు బ్యాంకు సేవలను అందుబాటులో తెచ్చారన్నారు. హరిత విప్లవం తీసుకొచ్చి పంటలు దిగుబడి పెంచి అన్నదాతల శ్రేయస్సు కోసం పాటుపడిన వ్యక్తి ఇందిరాగాంధీని ఆయన అన్నారు.ఇందిరా గాంధీ కుటుంబం పూర్తిగా ప్రజాసేవకై ప్రాణాలర్పించారని ఆయన అన్నారు.ధీరశాలి అయిన ఇందిరా గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలని సూచించారు.

# పాల్వంచ మండలంలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను, డ్రైనేజీలను వెంటనే మరమ్మతులు చేయాలి




బిఆర్ఎస్ పార్టీ పాల్వంచ

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈరోజు వరకు రోడ్లపై తట్టెడు మట్టి పోయట్లేదు,కొత్త రోడ్ల నిర్మాణం చేయడం లేదు. గ్రామ పంచాయతీలకు రెండు సంవత్సరాల నుండి ఎన్నికలు నిర్వహించకపోవడం వలన పాలకవర్గాలు లేక గ్రామాలలో అభివృద్ధి కుంటుపడి రోడ్లు మొత్తం గుంటలమయంగా మారి రోడ్డుకు ఇరుపక్కల పిచ్చి చెట్లు మొలిసి రహదారులని అస్తవ్యస్తంగా మారాయి. డ్రైనేజీలలో చెత్త, చెదారం, మురుగునీరు పేరుకుపోయి దుర్గంధంగా తయారయ్యాయని ఈ యొక్క సమస్యలపై భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు బుధవారం పాల్వంచ మండలంలోని పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని పాల్వంచ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంతపురి రాజు గౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్, కాలేరు సింధు తపస్వి ల ఆధ్వర్యంలో పాల్వంచ ఎంపీడీవో ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా మంతపురి రాజు గౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్, కాలేరు సింధు తపస్వి లు మాట్లాడుతూ...పాల్వంచ మండలంలోని 36 గ్రామపంచాయతీలలో రోడ్లు మొత్తం గుంటల మాయంగా మారాయని, డ్రైనేజీలు అన్ని మురుగునీరు, చెత్తా, చెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయని, తక్షణమే వాటన్నింటిని మరమ్మతులు చేయాలని మరియు పాల్వంచ మండలంలో కొత్త రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని తక్షణమే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, మారుముళ్ల కిరణ్, పూజల ప్రసాద్, కొట్టే రాఘవేంద్ర (రవి), తోట లోహిత్ సాయి, కాలేరు అఖిల్ మహర్షి, తోట ప్రవీణ్, పోసారపు అరుణ్ కుమార్, మహమ్మద్ ఆదిల్, కుమ్మరి కుంట్ల వినోద్, గిద్దలూరి శివ సాయి, కూరెల్లి మురళీమోహన్,దాసరి సురేష్ నడిగట్ల రంజిత్, ఎస్ కె. రియాజ్, వరపర్ల జీవన్, అనిల్, ఫరీద్, షారుక్, మున్నా, హసీబ్, షరీఫ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా కుండే వెంకటేశం...!!!

**గట్టుప్పల్ మండలం నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** గట్టుప్పల్ మండలం తేరుటుపల్లి గ్రామానికి చెందిన కుండే వెంకటేశం కురుమ,యువ చైతన్య సమితి నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక ఈరోజు జరిగింది హైదరాబాదులో కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు గా కుండే వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ కురుమల సంక్షేమం కోసం తన వంతుగా నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. కురుమ సంఘం నిరంతరం పేద ప్రజల అభ్యున్నత కోసం కూడా పనిచేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతామన్నారు.తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులుగా గొరిగె నర్సింహా కురుమ,సలహాదారులుగా కొడే పోచయ్య కురుమ,న్యాయ సలహా దారులుగా నోముల ప్రసన్న కుమార్ కురుమ గారి ఆధ్వర్యంలో నూతన రాష్ట్ర కమిటీ ని నియమించడం జరిగింది.ప్రతి 2 ఏళ్లకు ఏ విధంగా ఎన్నిక జరుగుతుందో ఈ సారి కూడా పెద్దల ఆధ్వర్యం లో రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారం చెయ్యడం జరిగింది.అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొల్లు రమేష్ కురుమ గారు కొత్తూరి చంద్రమౌళి కురుమ,మీస సత్యనారాయణ కురుమ ఎల్లమ్మల కృష్ణ రాజు కురుమ,ప్రధాన కార్యదర్శి గా గౌడ రాజ్ కుమార్ కురుమ,కార్యనిర్వాహక అధ్యక్షులుగా కానుగంటి






వెంకటేష్ కురుమ గారు కోశాధికారి గా రావుల ఐలయ్య కురుమ మందుల సైదులు కురుమ రాష్ట్ర కార్యదర్శి. బండ శ్రీకాంత్ కురుమ,కోడూరి అశోక్ కురుమ ప్రచార కార్యదర్శి.కేవైసీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,నల్గొండ జిల్లా బండారు శంకర్ కురుమ,మరియు రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది..ఎన్నిక అనంతరం కేవైసీఎస్ భవిష్యత్తు లో కులం కోసం పని చేస్తుంది అని తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తప్పకుండ కేవైసీఎస్ నిలబడుతుంది అని రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు..

# ఇంగ్లీష్ రాని అమ్మాయి కలెక్టర్ అయ్యింది



సురభీబిగౌతమ్...

**ప్రతినిధి కల్లెం బాలకృష్ణ నవంబర్ 19.( అఖండ భూమి న్యూస్ ):** మధ్యప్రదేశ్ నవంబర్ - 19. సురభి - గౌతమ్ అనే అమ్మాయి.ఐఏఎస్ ఆఫీసర్ కావాలని పదో తరగతిలోనే నిర్ణయించుకుంది. మధ్య ప్రదేశ్‌లోని అత్యంత వెనుకబడిన, కుగ్రామం నుండి వచ్చిన ఆ అమ్మాయి తన కలను సాకారం చేసుకోవడానికి ఎంతో కష్టపడింది. ఇంగ్లీష్ మాట్లాడలేక అవమానపడింది. చివరకు అనుకున్నది సాధించింది. ఎంతో మంది అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలిచింది. ఆమె ప్రయాణం గురించి మరిన్ని విశేషాలు. 'ఆరో తరగతి లెక్కల పరీక్షలో వందకు వంద మార్కులు సాధించాను. అప్పుడే క్లాసులో నాకంటూ ఓ గుర్తింపు, ప్రోత్సాహం లభించింది. ఎంత శ్రమిస్తే అంత గుర్తింపు వస్తుందని అప్పుడే నాకు అర్థమయింది" అంటూ తన స్కూలు చదువును గుర్తు చేసుకుంది సురభి. పదో తరగతిలో లెక్కలు, సైన్స్‌లో వందకు వంద మార్కులను సాధించింది. ఈ విజయం ఆమెకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చిపెట్టింది. తన కలను నేరవేర్చుకోవడానికి ఈ విజయాన్ని ఓ మార్గంగా భావించింది. బాధ్యతగా భావించి ప్రస్తుతం ఓ మనిషి బతకాలంటే కనీసం వైద్యం, విద్యుత్ ఉండాలి. అయితే సురభి పుట్టిన గ్రామంలో ఇలాంటి మౌలిక సదుపాయాలు లేవు. అందుకే ఎప్పటికైనా ఐఏఎస్ ఆఫీసర్రై ఇలాంటి గ్రామాలకు సేవ చేయాలని నిర్ణయించుకుంది. ఇలాంటి ఎన్నో కలలు, ఆశయాలతో ఇంజనీరింగ్ చేయడానికి భూపాల్ వెళ్ళింది. "నాకు తెలుసు నాపై ఎంత బాధ్యత ఉందో. నా విజయం వెనుక మా గ్రామంలోని ఎంతో మంది అమ్మాయిల కలలు దాగి ఉన్నాయి. వారి ఆశలను, కలలను తీర్చడం నా బాధ్యత" అంటూ ఆమె తన కాలేజీలో చేరిన మొదటి రోజు గుర్తు చేసుకుంది. ఆ గ్రామం నుండి పై చదువుకు గ్రామం వదిలి బయటకు అడుగుపెట్టిన మొదటి అమ్మాయి సురభి.

### వెనక్కు వెళ్ళిపోవాలని

అప్పటి వరకు ఆమె హిందీ మీడియంలో చదువుకుంది. అయితే అక్కడి పిల్లలందరూ ఇంగ్లీష్‌లో అనర్గళంగా మాట్లాడుతున్నారు. ఇది సురభికి పెద్ద ఎదురు దెబ్బగా అనిపించింది. మొదటి రోజు క్లాసు రూములో తనని తాను పరిచయం చేసుకున్న రోజే అవమానానికి గురయ్యింది. అది భరించలేక తన సామాను సర్దుకుని తిరిగి గ్రామానికి వెళ్ళిపోవాలనుకుంది. ఇదే విషయాన్ని తల్లికి చెబితే "సవాళ్ళు ఎదురైనప్పుడే ధైర్యంగా నిలబడాలి" అని సలహా ఇచ్చింది. "గ్రామంలో నా లాంటి ఆడపిల్లలు ఎందరో నా విజయం కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు నేను వెనక్కు వెళ్ళిపోతే మూసి ఉన్న తలుపులు ఇక ఎప్పటికీ తెరుచుకోవు" అని తనకు తాను ధైర్యం చెప్పుకుంది.

### ఏ మూలనో అసంతృప్తి

ఇక తన ప్రయాణాన్ని ఆపదలచుకోలేదు. తన శ్రమను రెట్టింపు చేసింది. ఇంగ్లీష్ మాట్లాడడం నేర్చుకుంది. నలుగురిలో తనని తాను ఇంగ్లీష్‌లో పరిచయం చేసుకోవడానికి భయపడిన సురభి తన కాలేజీలోనే కాదు ఆ యూనివర్సిటీ పరిధిలోనే టాపర్‌గా నిలిచింది. సివిల్ సర్వీస్ పరీక్షలు రాయాలంటే కనీసం 21 ఏండ్లు ఉండాలి. అయితే ఆమెకు వయసు సరిపోలేదు. దాంతో ఆ సమయాన్ని కూడా ఆమె వృధా చేసుకోకుండా ఇతర పోటీ పరీక్షలు రాసి ఎంపికయింది. కానీ ఇవేవీ ఆమెకు తృప్తి నివ్వలేకపోయాయి. ఏ మూలనో అసంతృప్తి. అసలు లక్ష్యాన్ని తల్లి ఆమెకు గుర్తు చేసింది. దాంతో మళ్ళీ సివిల్ సర్వీస్‌పై దృష్టి పెట్టింది.

### ఒక్కో నిమిషం

సాధారణంగా సివిల్స్‌కు సిద్ధమయ్యే వారు తమ ధ్యాస మొత్తం వాటిపైనే పెడతారు. కానీ సురభి అలా చేయలేదు. రైల్వేలో ఉద్యోగం చేస్తూ సాయంత్రం సమయంలో ఒక్కో పేపర్‌కు నాలుగు గంటలు సమయం కేటాయించేది. అయితే లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఆ సమయం సరిపోదు. అందుకే మరింత సమయాన్ని కేటాయించింది. దొరికిన ప్రతి నిమిషాన్ని ఉపయోగించుకుంది. కావల్సిన మెటీరియల్ సేకరించుకుంది.

### అమ్మే స్ఫూర్తిగా

జీవితంలో ఇబ్బంది పెట్టే క్షణాలు ఎన్నో వస్తాయి. వాటిని తట్టుకున్న వాళ్ళే విజయం సాధించగలరు. "మా అమ్మ 23 ఏండ్ల వయసులో ముగ్గురు పిల్లలకు తల్లి అయ్యింది. కుటుంబం కోసం ఎంతో కష్టపడింది. పది నెలల పాపను వదిలిపెట్టి, ఇంటి బాధ్యతలు చూసుకుంటూ పది కిలో మీటర్లు వెళ్ళి ఉద్యోగం చేసి వచ్చేది. అంత బాధ్యతను మోస్తూ కూడా ఎవ్వరినీ నిందించలేదు. కానీ నాకు అలాంటి బాదరబందీలు లేవు. కాస్త కష్టపడితే అనుకున్నది సాధించగలను. ఇలా అమ్మను చూసి ఎన్నో నేర్చుకున్నాను" అన్నది సురభి.

### సేవ చేసినప్పుడే


ఇలా ఎంతో కష్టపడి సివిల్స్‌లో ఆలిండియా 50వ ర్యాంకు సాధించిన ఆమె "గుజరాత్‌లో నా మొదటి పోస్టింగ్. ఇక్కడి వాతావరణం చాలా కొత్తగా అనిపించింది. సమాజానికి సేవ చేయాల్సిన సివిల్ సర్వీస్‌ను ఇక్కడి వాళ్ళు ఓ అధికారంగా భావిస్తున్నారు. కేవలం బాధ్యత తీసుకున్నంత మాత్రాన అధికారి కారు. ప్రజలకు సేవ చేసినప్పుడే ఈ వృత్తికి అసలైన గౌరవం" అంటారామె. ఇలాంటి ఆలోచనలతోనే సురభి తన పనిని ప్రారంభించారు. తన చేతలతో అతి తక్కువ కాలంలోనే ప్రజల గౌరవాన్ని పొందారు.

### ఎన్నో సవాళ్ళు

సురభి ప్రస్తుతం గుజరాత్‌లోని వడోదర ప్రాంతంలో అసిస్టెంట్ కలెక్టర్‌గా బాధ్యతలు చూస్తున్నారు. "ఇప్పటి వరకు ఎన్నో నేర్చుకున్నాను. ఒక్కో ప్రాంతంలో ఒక్కో పరిస్థితి. ముఖ్యంగా రాజకీయ పరిస్థితులు వేరువేరుగా ఉంటాయి. ఎన్నో ఒత్తిళ్ళను, సవాళ్ళను ఎదుర్కోవల్సి వస్తుంది. అలాంటివి ఎన్ని ఎదురైనా ప్రజల అవసరాలు తెలుసుకుని వాటిని తీర్చడంపైనే దృష్టి పెడుతున్నాను" అంటారామె. ఈ విధంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి సురభి ఎన్నో అడ్డంకులను బద్దలు కొట్టుకుంటూ ముందుకు సాగారు. ఒక స్ఫూర్తి దాయకమైన ఆఫీసర్‌గా గుర్తింపు పొందారు. ఎంతో మంది విద్యార్థులకు, యువతకు ఆదర్శంగా నిలిచారు...

# మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి ఉత్సవాలు

**నల్గొండ జిల్లా నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ పట్టణ కేంద్రంలో ఈరోజు భారత మాజీ ప్రధాని ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి ఉత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య ఆధ్వర్యంలో రోడ్లు % డ% భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, పూలు చాల్లి, నిర్వహించడం జరిగింది...ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,మాజీ సర్పంచ్ ఈశ్వర్,చింతమల్ల గోపి,పట్టణ అధ్యక్షులు పెద్ద బండ వెంకన్న. తదితరులు పాల్గొన్నారు...



# బి టి పి ఎస్ నూతన కార్యవర్గ పరిచయ కార్యక్రమం



**మణుగూరు నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327 ఐ ఎన్ టి యు సి టీజీ జెన్కో ప్రెసిడెంట్ పిన్నింటి మాధవరావు అధ్యక్షతన బి టి పి ఎస్ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. రీజినల్ అధ్యక్షులుగా భూక్య కృష్ణ నాయక్, ప్రధాన కార్యదర్శిగా పొన్నగంటి సాంబయ్య, కోశాధికారిగా సారయ్య, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె రామయ్య,మహిళ ప్రతినిధిగా ఉమాదేవి ఎన్నుకోవడం జరిగింది.నూతన ఒక కార్యవర్గాన్ని బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న పరిచయం చేయడం జరిగింది అలాగే కార్మికుల పలు సమస్యలపై చర్చించడం జరిగింది.కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించినారు. ఈ కార్యక్రమంలో టీజీ జెన్కో సెక్రెటరీ సాయిబాబు,ఐటీసీ లేబర్ సెల్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారావు,కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారావు,కేటీపీఎస్ రీజినల్ ప్రెసిడెంట్ డోలి శ్రీనివాసరావు,జెన్కో వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు...



- పాల్గొన్న మండల కాంగ్రెస్ శ్రేణులు

- నివాళులులర్పించిన పార్టీ అభిమానులు

**అశ్వాపురం, నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** దివంగత మాజీ మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలను అశ్వాపురం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇందిరమ్మ చిత్రపటానికి పూలలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పార్టీ మండలధ్యక్షులు శ్రీ ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ....అమ్మ ఇందిరమ్మ మరణించి నేటికీ 41 ఏండ్లు గడిచినా భారతజాతి గుండెల్లో ఎప్పటికీ సజీవంగా ఉంటారని,దేశానికి ఆ మహనీయురాలు అందించిన సేవలను,ఆమె కీర్తిని,స్ఫూర్తిని కొనియాడిన అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, కొండాబత్తుల ఉపేందర్, తూము వీరరాఘవులు, బచ్చు వెంకటరమణ, ఆవుల రవి, మట్టా వీరభద్రారెడ్డి, గొల్లపల్లి నరేష్, ఎస్కే మోసిన్, కొప్పుల శ్రీనివాసరెడ్డి, వేముల విజయ్, కోలా శశికాంత్, బొబ్బల సాయి కుమార్,మాదినేని నరసింహారావు, బరాజు సంపత్, కాసర్ల నరసయ్య, మురికిపూడి వెంకటేశ్వర్లు, యువజన శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మహిళా జర్నలిస్టులకు పోలీసు భరోసా..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ మహిళా జర్నలిస్టులపై ఆన్‌లైన్ ట్రోలింగ్, బెదిరింపులు పెరుగుతుండటంపై పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్‌ను జర్నలిస్టుల ప్రతినిధి బృందం కలిసి ఫిర్యాదు చేసింది. అసభ్య వ్యాఖ్యలు, బెదిరింపులు, వ్యక్తిగత వివరాలు ప్రచారం చేస్తూ జరుగుతున్న క్రమబద్ధమైన ఆన్‌లైన్ వేధింపుల వివరాలు, వీడియోలు, స్క్రీన్‌షాట్లు కమిషనర్‌కు అందజేశారు. అందుబాటులో ఉన్న ఆధారాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, సంబంధిత సోషల్ మీడియాలో హ్యాండిల్లపై ఐపీసీ, ఐటీ చట్టం ప్రకారం దర్యాప్తు ప్రారంభిస్తామని సజ్జనార్ హామీ ఇచ్చారు. మీడియా స్వేచ్ఛపై దాడిగా మారుతున్న ఈ వేధింపులపై నగర పోలీసులు త్వరలో తదుపరి చర్యలు చేపట్టనున్నారు.

# డైరెక్టర్ రాజమౌళిపై 3 కేసులు నమోదు..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** వారణాసి గ్లింప్స్‌లో మహేష్ బాబు నందిపై కూర్చోని కనిపించడంతో.. హిందువులు ఎంతో పవిత్రంగా కొలిచే నందిపై హీరోని కూర్చోబెట్టాడని ఒక కేసు బాహుబలి ది ఎటర్నల్ వార్ ట్రైలర్‌లో బాహుబలి, ఇంద్రుడితో యుద్ధం చేస్తున్నట్టుగా చూపించాడని రాజమౌళిపై మరో కేసు నమోదైనట్లు సమాచారం. ఇప్పటికే వారణాసి ఈవెంట్‌లో హనుమంతుడిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశాడని రాజమౌళిపై సరూర్‌నగర్ పోలీసులకు రాష్ట్రీయ వానర సేన సంఘం వానర సేవా సంఘం ఫిర్యాదు చేసింది.

# మహిళలకు సారె పెట్టాలని మా ప్రభుత్వ నిర్ణయం: సీఎం రేవంత్‌రెడ్డి..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన చీరలను ప్రజలు పొలాల్లో కట్టేవారని వ్యాఖ్యానించిన ఆయన, తమ ప్రభుత్వం మాత్రం మహిళలు నిజంగా ఉపయోగపడే, నాణ్యమైన సారెలను ఇవ్వాలని నిర్ణయించిందని తెలిపారు. "గ్రామీణ ప్రాంత మహిళలకు ముందుగానే చీరలు పంపిణీ చేస్తున్నాం. ప్రభుత్వం ఇచ్చే చీరను ప్రతి మహిళ గౌరవంగా ధరించేలా చూడడం మా లక్ష్యం. ఇంటింటికీ చీరలు పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశించాం" అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.

# దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప పరిపాలన ధక్షురాలు ఇందిర....



**ఆలేరు నవంబర్ 19. (అఖండభూమి న్యూస్):** దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి బాటలో నడిపించిన గొప్ప ప్రజా నాయకురాలు ఇందిరా గాంధీ అని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంద్రాజు వెంకటేశ్వరరాజు అన్నారు. బుధవారం నాడు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, ప్రజల హృదయాలలో చేరగని ముద్రవేశారని అన్నారు. నాడు దేశ ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బ్యాంకులను జాతీయం చేస్తే, నేటి ప్రధాని నరేంద్ర మోడీ బ్యాంకులను ప్రైవేటుపరం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఇందిరా గాంధీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అనేక ప్రాజెక్టులు నేటి యువతకు ఉపాధి కల్పిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల దశరథ యాదవ్, బుగ్గ నవీన్, తదితరులు పాల్గొన్నారు....

# మావోయిస్టులు కుల్లంగిపోండి...

మాజీ మావోయిస్టు కోటేశ్వరరావు పిలుపు....



**హైదరాబాద్ నవంబర్ 19. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం మారుతున్న రాజకీయాలకు అనుకూలంగా మావోయిస్టులు లొంగిపోవాలని మాజీ మావోయిస్టు నాయకులు మల్లోజుల కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. మావోయిస్టులు లొంగిపోతే ప్రభుత్వంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాను పూజిత వ్యవహరిస్తానని చెప్పారు. దేశంలో మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా మావోయిస్టులు లొంగిపోయి, క్రమ ప్రాణాలను రక్షించుకోవాలని కోరారు. లొంగిపోయే మావోయిస్టులు తన చరవాణి నెంబర్ 8856038533 నంబర్ను సంప్రదించాలని సూచించారు....

అఖండ భూమి

గురువారం 20 - 11 - 2025

## ఎరుకల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత....



**తుర్కపల్లి నవంబర్ 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి ఈ ధ్యానబోయిన నర్సమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఎరుకల కుమారస్వామి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్ తన పితృమూర్తి ఎరుకల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థం నరసమ్మ కుటుంబానికి బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దేవరుప్పల మల్లేష్, వీరమ్మ కమిటీ సభ్యులు బాలయ్య, ద్యానబోయిన బోందయ్య, జేరిపోతుల చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ బూత్ అధ్యక్షులు గాజె మల్లేష్, దత్తయపల్లి, వెల్పుపల్లి గ్రామాల మాజీ ఉప సర్పంచ్లు ధ్యానబోయిన అచ్చయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు పోచయ్య, నగేష్, మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు, తదితరులు పాల్గొన్నారు....

## బీసీల 42% శాతం రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు...

మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం/ గొల్ల కురుమ డోలు దెబ్బ / రజక సంఘం



**చండూరు మండలం నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు మునుగోడు నియోజకవర్గం చండూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్/ గొల్ల కురుమ డోలు దెబ్బ/ రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు / డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ / మాల్ల యాదయ్య హాజరై మాట్లాడుతూ. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్ళి ప్రధాన మంత్రిని కలిసి ఒత్తిడి తీసుకు వచ్చి బీసీ ల 42 శాతం బిల్లుకు పార్లమెంట్ లో చట్ట బద్ధత కల్పించి 9 వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో రజక సంఘం చండూరు మండల అధ్యక్షుడు నాగిళ్ళ శంకర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అందుగుల ఆనంద్ మాదిగ , ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారపాక అంజి మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు అన్నెపాక శంకర్ , బుషిపాక శాంతి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా శోభన్ , నాంపల్లి మండల ఇన్చార్జి పూదరి సైదులు , మునుగోడు మండల ఇన్చార్జి మంగి మహేష్ , నారపాక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో గొర్రెల కాపరి కుటుంబానికి ఆర్థిక సహాయం....





**యాదగిరిగుట్ట నవంబర్ 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని చెల్లేరు గ్రామానికి చెందిన గొర్రెల కాపరి తోటకూరి వీరమ్మ వీరస్వామి దంపతుల గొర్రెల వీధి కుక్కలు దాడి చేసి 35 గొర్రెలను చంపిన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కురుమ యువ సేన నాయకులు స్పందించి అత్యంత పేద కుటుంబానికి చెందిన వీరమ్మ వీరస్వామి దంపతులకు బుధవారం నాడు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలు బీరమ్మ వీరస్వామి కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం గొర్రెల కాపర్ల కుటుంబానికి ఎక్స్గ్రేషియా చెల్లించి, ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన బీరమ్మ వీరస్వామి దంపతులకు కనీసం నివసించడానికి ఇల్లు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కురుమ చైతన్య పౌండర్, మహిళా అధ్యక్షురాలు జన్నే వెన్నెల, నాయకులు చిర్ర చందు కురుమ, యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు బండారు శ్రీశైలం కురుమ, కురుమ యువ చైతన్య సమితి ప్రధాన కార్యదర్శి కడారి నరేంద్ర కురుమ, రాష్ట్ర ఉపాధ్యక్షులు దయ్యాల రాజు కురుమ, రాష్ట్ర కార్యదర్శి భూమండ్ల అశోక్ కురుమ, చుల్లేరు గ్రామ తాజా మాజీ సర్పంచ్ తోటకూరి వీరయ్య కురుమ, తాజా మాజీ జెడ్పిటిసి సభ్యురాలు తోటకూరి అనురాధ బీరయ్య కురుమ, గొర్రెల మేకల పెంపకం దారుల అధ్యక్షులు తోటకూరి యాదయ్య కురుమ, పాల సంఘం మాజీ చైర్మన్ గువ్వల సిద్ధులు కురుమ, కురుమ సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## దశదినకర్మలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఐలయ్య



**ఆలేరు నవంబర్ 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు మాతృమూర్తి దశదినకర్మ బుధవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో కలిసి టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## గంజాయి కేసులో ఇద్దరు వ్యక్తులు అరెస్టు




**బెల్లంపల్లి నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను బుధవారం అరెస్టు చేసి పట్టుకోవడం జరిగిందని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... గోలేటి ప్రాంతానికి చెందిన అడ్డూరి జగన్,జంగంపల్లి ప్రశాంత్ అనే ఇద్దరు యువకులు మాదారం వన్ ఇంక్లైన్ సమీపంలో గంజాయి తీసుకు వస్తున్నట్లు సమాచారం తెలిసిందన్నారు.వెంటనే మాదారం ఎస్సై సౌజన్య సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి ఆ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందన్నారు.ఆ ఇద్దరు వ్యక్తుల నుండి 120 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందన్నారు.ఎక్కడైనా గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే వెంటనే తమకు తెలియజేయాలని వారి వివరాలను గోపంగా ఉంచుతామని సిఐ తెలిపారు...

## గోకవరంలో ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి ం వీరనారికి కంబాల శ్రీనివాసరావు నివాళులు



**గోకవరం, నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లో భారత స్వాతంత్ర్య సమరంలో అజరామరమైన వీరనారి రాణి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు బుధవారం గోకవరం తాటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయ ప్రాంగణంలో విశేషంగా నిర్వహించబడాయి. వీరనారి చిత్రపటానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పూలమాలలు అర్పించి, ఘనంగా నివాళులు సమర్పించారు. "వీరత్వం, ధైర్యసాహసం అంటే ఝాన్సీ లక్ష్మీబాయి" %-% కంబాల శ్రీనివాసరావు ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ "రాణి లక్ష్మీబాయి ధైర్యసాహసాలు భారత చరిత్రలో చెరగని ముద్ర వేశాయి. బ్రిటిష్ దోపిడీ పాలనను ధీటుగా ఎదుర్కొని, స్వాతంత్ర్య ఉద్యమంలో అగ్రగామిగా నిలిచిన వీరవనిత ఆమె" అని తెలిపారు. "మహానుభావుల ఆశయాలను నిలబెట్టడం మన బాధ్యత. రాణీ లక్ష్మీబాయి చూపిన ధైర్యం, దేశభక్తి ప్రతి ఒక్కరికీ శాశ్వత ప్రేరణ" అని ఆయన పిలుపునిచ్చారు. వేడుకల్లో నాయకుల ఉత్సాహభరిత పాల్గొనడం ఈ కార్యక్రమంలో వై. రామవరం మండల అధ్యక్షులు కడబాల ఆదివిష్ణు, నాయకులు బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, దోసపాటి సుబ్బారావు, తాటికొండ సురేష్, నెల్లి శ్రీను, నందూరి దుర్గారావు, అంబటి శ్రీను, సుధా, రామసేన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సమావేశం అంతా దేశభక్తి నినాదాలతో మార్మోగి, ఝాన్సీ లక్ష్మీబాయి వీరగాథలను స్మరించుకుంది.

# ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలు నిర్వహించిన మహిళా కాంగ్రెస్ నేతలు



**ఆలేరు నవంబర్ 19.(అఖండభూమి న్యూస్):** జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు పూల ఆదేశాల మేరకు బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఏకశిలా పబ్లిక్ పాఠశాలలో బాలికలకు ప్రియదర్శిని సానిటరీ నాప్కిన్స్ ను ఇందిరా గాంధీ 18వ జయంతి సందర్భంగా ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు పాకెట్స్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాము అనిత తో కలిసి పంపిణీ చేశారు. ప్రతినెల మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో 200 మంది పిల్లలకు ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానిగా, భారతరత్న అవార్డు గ్రహీతగా ఇందిరాగాంధీ దేశం కోసం అనేక సేవలు చేశారని గుర్తు చేశారు. భారత సమైక్య నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు విశేషంగా కృషి చేసిన ఆమెకు ఉక్కు మనిషిగా గుర్తింపు వచ్చిందని తెలిపారు. ఇందిరాగాంధీ హయాంలో గరీబ్ హటావో నినాదంతో ప్రజలతో మనవికమై భారతదేశాన్ని ఏకతాటిపై తీసుకువచ్చిన ఘనత ఆమెకే దక్కిందని కొనియాడారు. పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ, నివాసం లేని పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లను, భూమిలేని వారికి భూ పంపిణీ కార్యక్రమం చేపట్టి సామాన్య ప్రజలకు అతి చేరువగా ఉన్న ఏకైక ప్రధానిగా నిలిచారని తెలిపారు. 20 సూత్రాల పథకాన్ని తీసుకువచ్చిన గొప్ప నాయకురాలు పని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా పంపిణీ చేయడం గొప్ప విషయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కవిత, బ్లాక్ అధ్యక్షురాలు మాధవి, మండల అధ్యక్షురాలు రేణుక, ఝాన్సీ, నాయకురాలు పరంజ్యోతి, సరోజనమ్మ, జ్యోతి, రేణుక, భాగ్య, మండల నాయకురాళ్లు, పట్టణ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు,....

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులు, ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ కోసం



షాద్ నగర్ జర్నలిస్టుల ఛలో కలెక్టరేట్

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలం చెల్లి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తోందనీ.. ప్రతీ మూడు నెలలకు ఒక్కసారి రెన్యూవల్ చేస్తూ స్టిక్కరింగ్ పద్ధతి కొనసాగిస్తూ వస్తున్న తీరుపై రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులు ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తూ బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించే కార్యక్రమానికి సంసిద్ధులయ్యారు. ఇందులో భాగంగా షాద్ నగర్ డివిజన్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తరలి వెళ్లారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపీ), షాద్ నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జే రాఘవేందర్ గౌడ్, నరేష్, జిల్లా కార్యదర్శి లక్కాకుల రమేష్ కుమార్, ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తదితరులు ఆధ్వర్యంలో డివిజన్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి తరలి వెళ్లారు.జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలం చెల్లి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తోందనీ.. ప్రతీ మూడు నెలలకు ఒక్కసారి రెన్యూవల్ చేస్తూ స్టిక్కరింగ్ పద్ధతి కొనసాగిస్తూ వస్తున్నందున వృత్తిలో నుంచి వెళ్లిపోయిన వారికి అక్రిడిటేషన్ కొనసాగుతున్నదనీ ఫిల్డ్ లో ఉండి జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్న వారికి కొత్తగా అక్రిడిటేషన్ ఇచ్చే పరిస్థితి లేదనీ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల పక్షాన ఆలోచన చేసి త్వరితగతిన స్టిక్కరింగ్ పద్ధతికి స్వస్తి చెప్పి.. కొత్త ఆక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలనీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా కేపీ, డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, నరేష్ లు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రయివేటు విద్యాసంస్థలో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు జర్నలిస్టుల కోటాలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలనీ డీఈవో ఇచ్చే లెటర్ ను విద్యాసంస్థల యాజమాన్యాలు కొన్ని పరిగణలోకి తీసుకోవడం లేదనీ దీనిపై ప్రత్యేక చొరవ తీసుకుని అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు విద్యాసంస్థలో ఫీజు రాయితీ కల్పించాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని జర్నలిస్టులు ముట్టడించారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ జర్నలిస్టులు జర్నలిస్టులు ఆంజనేయులు గౌడ్, శ్రీశైలం, సలీం, మన్సూర్ అలీ ఖాన్, నరసింహారెడ్డి, ఖాజా సోహెల్, రాకేష్, షకీల్, నరేష్, మన్సూర్ అలీ, కృష్ణ, జగన్, నరేందర్, శ్రీనివాస్, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ..!

ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీకి శ్రీకారం..

ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం..

ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారి..






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. బుధవారం సంబంధిత అధికారులతో మినీ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం లో నిర్వహించి దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా శ్రీకారం చుట్టిన చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని, మండలాల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. నవంబర్ 19 నుండి డిసెంబర్ 09 వరకు ఈ కార్యక్రమాలను నిర్వహించాలని, జిల్లాలో ఎంతమంది మహిళలకు చీరల పంపిణీ చేశారన్న వివరాలు సమగ్రంగా డేటా సేకరణ చేపట్టాలని తెలిపారు. పండుగ వాతావరణం లో ఘనంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. నియోజక వర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని,18 ఏళ్లు పైబడిన మహిళలు చీరలకు అర్హులని, పౌర సరఫరాల డేటా ప్రకారం 311922 మంది మహిళలు చీరలు పొందడానికి అర్హులని తెలిపారు. అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లతో కలసి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇందిరా మహిళా శక్తి సంఘాల తో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ఈ రోజు ప్రారంభించుకున్నాం అని, ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం , ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు .ఒక పండగ వాతావరణం లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు,వాటికి మహిళలను యజమానులను చేశామని,స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించాం, ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం ,ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం అని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని గ్రామీణ ప్రాంతాల్లో ఇవాళ్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందని మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సందర్భం లో వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, %ఎతీసశీ% సురేందర్, ఇందిరా మహిళా శక్తి సంఘాల, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలి.....






టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం...

ఫీజు రాయితీ ఇవ్వని పాఠశాలపై కఠిన చర్యలు ఉంటాయి... లిజిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

జర్నలిస్టులకు స్పష్టమైన హామీ


**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంర్ నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** త్వరలో డిఈవో ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తాం.... తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు జర్నలిస్టులు భారీగా హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు గణేష్, ప్రధాన కార్యదర్శి సైదులు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, మణి కుమార్, రాందాస్, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రభాకర్, నర్సింహ్మా, నేషనల్ కౌన్సిల్ సభ్యులు దేవేందర్ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజా పాషా, శ్రీనివాస్, తదితరుల తో కలిసి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని, జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలని అదేవిధంగా ఇల్లు స్థలాలు హెల్త్ కార్డులు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నవించారు.

**ఫీజు రాయితీ ఇవ్వని పాఠశాలపై కఠిన చర్యలు ఉంటాయి... జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి....**

రంగారెడ్డి జిల్లా పరిధిలో పనిచేస్తు అక్రిడేషన్ కలిగివున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 50% ఇవ్వాలని గతంలోనే ఆదేశాలు జారీ చేశామని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. త్వరలోనే డిఇఓతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి జర్నలిస్టుల పిల్లలకు స్కూళ్లలో ఫీజు రాయితీ ఇవ్వటానికి నిరాకరిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు. జర్నలిస్టులు తమ పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో రాయితీ దక్కని పక్షంలో నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాయితీ నిరాకరించిన పాఠశాలలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. అక్కడేషన్ల అంశానికి వస్తే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో నూతన అక్కడేషన్ కార్డులు జారీ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు చిలువేరు యాదగిరి, జగన్, షాద్నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్, గౌడ్ నరేష్, చేవెళ్ల అధ్యక్షులు రాజు, మహేశ్వరం అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహా, సురేందర్, రాజేందర్ నగర్ అధ్యక్షులు గోపాల్, ఎల్ బి నగర్ అధ్యక్షులు శ్రీ రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, షాద్నగర్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు గౌడ్ , సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# అన్నదాత సుఖీభవ డబ్బులు పడ్డాయ్ రైతులలో ఆనందం

**డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు**




**పిట్టలవాని పాలెం నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రైతులకు గుడ్ న్యూస్ ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధులు విడుదల చేసింది వైఎస్సార్ కడప జిల్లాలో జరిగిన కార్యక్రమంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు విడుదల చేశారు శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ నందిరాజుతోట రైతు సేవా కేంద్రం నందు లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏపీలోని 47 లక్షల మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3200 కోట్ల నిధులు విడుదల చేసింది. ఒక్కో రైతుకు రూ.7000చొప్పున జమ చేశారు ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.5000 కాగా.. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజన కింద రూ.2000 అందిస్తోంది. అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదలతో ఇది మంచి ప్రభుత్వం ఇది మన ప్రభుత్వం అని గ్రామాల్లో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు రైతు సేవా కేంద్రాలలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా అన్నదాత సుఖీభవ ప్రారంభ కార్యక్రమాన్ని డాక్టర్ గ్లోరి కోమలి సొసైటీ ప్రెసిడెంట్ ఉయ్యూరి వెంకటేశ్వరరావు సంగుపాలెం గ్రామ సర్పంచ్ శివ కుమారి కోడూరు సర్పంచ్ శ్రీనివాసరావు అగ్రికల్చర్ అసిస్టెంట్ సునీత మరియు ధన్యత గ్రామ సచివాల సిబ్బంది రైతులు గ్రామస్తులతో కలిసి వీక్షించారు ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరీ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ అమలులో భాగంగా తొలివిడత కింద రూ.7000, రెండో విడత కింద రూ.7000 అందించారు. మూడో విడత కింద రూ.6000 రైతుల బ్యాంక్ ఖాతాల్లో 2026 జనవరి ఆఖరు లేదా ఫిబ్రవరి నెలలో జమ చేసే అవకాశం ఉందని ఈ సందర్భంగా తెలియజేశారుసూపర్ సిక్స్ సూపర్ హిట్ అని కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుటలో చిత్తశుద్ధి కలిగి ఉంటుందని ఈ సందర్భంగా మాట్లాడారు.

# దేశ ప్రజలకు అమ్మ భారత రత్న ఇందిరమ్మ...




**చిలకలూరిపేట నవంబర్ 19( అఖండ భూమి న్యూస్):** ప్రతి భారతీయుడికి కనీస జీవన అవసరాలు అయిన కూడు, గూడు, గుడ్డ అందించడం ద్వారా కోట్లాదిమంది ప్రజల తోటి ఆప్యాయంగా అమ్మ అని పిలిపించుకున్న ఏకైక నాయకురాలు భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని పల్నాడు జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ కన్వీనర్ కల్యాణం రాఘవయ్య అన్నారు. భారతరత్న ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమం చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాఘవయ్య మాట్లాడుతూ హరిత విప్లవ సాధన ద్వారా దేశ ప్రజల ఆకలి తీర్చడంతో పాటు దేశాన్ని అన్నపూర్ణమ్మ గా తీర్చిదిద్దిన మహా నాయకురాలు ఇందిరాగాంధీ అని అన్నారు. రైతు, రైతు కూలీలను రెండు కళ్ళుగా భావించి వ్యవసాయ రంగ అభివృద్ధికి బంగారు బాటలు వేసిన చిరస్మరణీయురాలు ఇందిరమ్మ అని అన్నారు. నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ బాజీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల సంక్షేమం, రక్షణ రెండు కళ్ళుగా భావించిన నేత ఇందిరా గాంధీ అని అన్నారు. బంగ్లాదేశ్ స్వతంత్ర దేశం కావడంలో కీలక పాత్ర పోషించి ప్రపంచ ప్రజలతో అపర కాళిక అని, ధీర నాయకురాలని ప్రశంసలందుకున్నారని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే ఇందిరా గాంధీకి మనమర్పించే జయంతి కానుక అని కిసాన్ సెల్ నాయకుడు పేరేచర్ల రాఘవ రాజు అన్నారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చే రెడ్డి శ్రీరామ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్రగళ్ల రవి ,షేక్ బాజీ ఎడ్లపాడు , నాదెండ్ల మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు సాగి నరసింహారావు షేక్ బాజీలు పూలమాలలు వేసి జయంతి జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నసురుద్దీన్ పల్నాడు జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు కల్యాణం రాఘవయ్య జిల్లా కాంగ్రెస్ నూతన ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎరగళ్ళ రవి షేక్ బాజీ నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగి నరసింహారావు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి నాగేశ్వరరావు కిసాన్ సెల్ నాయకులు పేరేచర్ల రాఘవ రాజు బిసి నాయకులు అన్నపు రెడ్డి వెంకటేశ్వర్లుఉప్పు తోళ్ళ గోపి, షేక్ సునీల్ బాబు తాళ్లూరి రామారావు వేముల ఆంజనేయులు సిద్ధాబత్తుని రామకోటేశ్వరరావు గోపి, కాంగ్రెస్ నాయకులు దాసరి శ్యాం బాబు అల్లం సుబ్బారావు ఎస్సీ నాయకులు దావల యోసేపు, సి హెచ్ విక్టోరియా రాణి మోగిలి లక్ష్మి లేవీ, మైనారిటీ నాయకులు షేక్ గౌస్ ఎస్టీ విభాగం నాయకులు కేతావత్ సాంబశివ నాయక్ కేతవత్ భీమా నాయక్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# అన్నదాత సుఖీభవతో ' రైతులకు భరోసా... కూటమి నాయకులు

**మురారిలో జగ్గంపేట నియోజకవర్గం రెండో విడత రైతులకు నిధులు విడుదల**

**కాకినాడ జిల్లా గండేపల్లి అఖండ భూమి ప్రతినిధి శ్రీనివాస్**

జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం మురారి గ్రామంలోని కాకతీయ ఫంక్షన్ హాల్ లో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో జగ్గంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, జగ్గంపేట నియోజకవర్గం జనసేనఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ ప్రారంభించారు. రైతులు పండించే పంటకు పెట్టుబడి సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం- పిఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తోందని వారు అన్నారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నదాత సుఖీభవ పథకం రైతులకు ఆర్థిక భరోసాని ఇస్తుందని అన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని రైతులు, కూటమి నాయకులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారు.ఈ సందర్భంగాపోతుల మోహనరావు, తుమ్మలపల్లి రమేష్, అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ... సాగు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి, భూమి సాగు చేసుకునే కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం



రూ.14 వేలు, పిఎం కిసాన్ పథకం ద్వారా రూ. 6 వేలు ఆర్థిక సహాయం రైతులకు అందజేస్తున్నామని అన్నారు. అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ ద్వారా జగ్గంపేట నియోజకవర్గంలో మొదటి విడత 30.371, రెండవ విడత 30820 మంది మొత్తం61,191 రైతులకు రైతులకు గానూ 41 కోట్ల 21 లక్షలు నిధులు జమ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మూడు విడతలలో రైతులకు రూ. 20 వేలు అందజేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.



అన్నదాత కుటుంబాల్లో ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో జగ్గంపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. సంక్షేమం అభివృద్ధి పనులు చేపడుతూ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో తోట రవి, అడబాల భాస్కరరావు, బస్వా వీరబాబు, జాస్తి వసంత్, పైడిపాల సూరిబాబు, తోట గాంధీ, కంటిపూడి సత్యనారాయణ, చావా చౌదరి, కందుల కొండయ్య చౌదరి (బాబ్జి) దాపర్తి సీతారామయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు, గండేపల్లి జగ్గంపేట కిర్లంపూడి గోకవరం వ్యవసాయ అధికారులు, జగ్గంపేట ఉద్యాన అధికారిని, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షం.. ' స్పీకర్ అయ్యన్న పాత్రుడు



**మాట తప్పని ముఖ్యమంత్రి చంద్రబాబు.. నేడు రైతుల ఖాతాల్లోకి రూ. 7,000**

**నర్సీపట్నం నియోజకవర్గానికి రూ. 23.10 కోట్లు విడుదల**

**వివరాలను వెల్లడించిన ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**

**నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** రైతు సంక్షేమమే



ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. మంగళవారం అనకాపల్లి జిల్లా, నాతవరం లో జరిగిన కార్యక్రమంలో స్పీకర్ పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగా నేడు కేంద్ర ప్రభుత్వం వాటా రూ. 2,000, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 5,000 కలిపి మొత్తం రూ. 7,000 లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. గత ఆగస్టులో మొదటి విడతగా రూ. 7,000 ఇచ్చామని, మిగిలిన రూ. 6,000 త్వరలో మరో విడతలో అందజేస్తామని స్పష్టం చేశారు.

?జిల్లాల వారీగా నిధుల వివరాలు: రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతులకు గాను ఈ ఒక్కరోజే రూ. 3,135 కోట్లు విడుదల చేసినట్లు స్పీకర్ తెలిపారు. ?అనకాపల్లి జిల్లా: జిల్లా వ్యాప్తంగా 2,42,480 మంది రైతులకు సుమారు రూ. 158.40 కోట్లు జమ అయ్యాయి. ?నర్సీపట్నం నియోజకవర్గం: నియోజకవర్గంలోని 35,040 మంది రైతులకు గాను రూ. 23.10 కోట్లు విడుదలయ్యాయి. ?నాతవరం మండలంలోని 10,780 మంది రైతులకు నేడు రూ. 7.12 కోట్లు వారి ఖాతాల్లో పడ్డాయి. ?రైతులు ఈ పెట్టుబడి సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పీకర్ సూచించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రీయ వ్యవసాయం **(Natural Farming)** వైపు రైతులు మొగ్గు చూపాలని, తద్వారా ఆరోగ్యాన్ని మరియు నేల సారాన్ని కాపాడుకోవచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జనసేన నియోజవర్గ ఇంచార్జ్ రాజన్న వీర సూరి చంద్రతాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, జడ్పిటిసి సుకల రమణమ్మ, ఆర్డీవో వివి రమణ, ఏ డి ఏ శ్రీదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ,, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో నిజాన్ని నిర్భయంగా తమగళం-కలంతో సమాజాన్ని చైతన్య పరుస్తున్న జర్నలిస్టుల

**అంతర్జాతీయ జర్నలిస్ట్ దినోత్సవం నేడు.**



**యానాం నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** జర్నలిస్టులు ప్రజల కళ్ళు-చెవులుగా పనిచేస్తూ,ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించే బాధ్యత జర్నలిస్టులపై ఉంది అందువల్ల జర్నలిస్టుల ప్రయత్నాలను గుర్తించడానికి ఒక రోజు ఉండటం ముఖ్యం. ప్రపంచవ్యాప్తంగా జర్నలిస్టులు తమ ప్రాణాలకు ముప్పును ఎదుర్కొంటున్నారు, కొంతమంది జర్నలిస్టులు తమపని కారణంగా ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుని హత్యచేయబడ్డారు, మరికొందరు బాంబు పేలుళ్ల వంటి సంఘటనలలో చంపబడ్డారు. ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రభుత్వాల రాజకీయవిషయాల గురించి సేకరించినప్పుడు జర్నలిస్టులను వేధింపులు- బెదిరింపులకు గురి అవుతూనే ఉన్నారు. జర్నలిస్ట్ లు తమతమ విధులను నిర్వర్తిస్తూ ప్రాణాలను అర్పించిన జర్నలిస్టుల జ్ఞాపకాలకు గుర్తుగా నవంబరు 19 రోజును అంతర్జాతీయ జర్నలిస్టు దినోత్సవం జరుపుకుంటారు..

## 4.6 డిగ్రీలు జి.మాడుగుల.



**జి. మాడుగుల, నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** రోజు రోజుకు మండలంలో ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. బుధవారం జి.మాడుగుల లో 4.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ వాతావరణం విభాగ అధిపతి ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోవడంతో ప్రజలు ఇక్కట్లు పడ్డారు. వారం రోజులలో కనిష్ట స్థాయికి చేరుకోవడం ఇది మూడో సారికవడంతో ప్రజలు అల్లాడి పోతున్నారు. ఇలాంటి వాతావరణం లో వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు.

## అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ నిధులు విడుదల




**చెరుకుపల్లి : నవంబర్ 19( అఖండ భూమి న్యూస్ ):** రైతుల సంక్షేమమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రధమ ధ్యేయమని బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ భావన అన్నారు. 21వ అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. చెరుకుపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆర్డిఓ రామలక్ష్మి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో ప్రోత్సాహకాలను అందిస్తుందని వాటిని అర్హులైన ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. వ్యవసాయ రంగంలో ప్రతి పంటకు అనుగుణంగా యాంత్రిక పరికరాలను, విత్తన ఉత్పత్తిని ప్రభుత్వం అందిస్తుందని రైతులందరూ ఆయా పథకాల పట్ల అవగాహన కలిగి వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం స్థాయిలో 18 కోట్ల 81 లక్షల చెక్కును ఆమె ఆవిష్కరించారు. నగదు పొందడంలో ఏమైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే తక్షణమే స్థానిక వ్యవసాయ శాఖ అధికారుల సంప్రదించి అర్హత కలిగిన ప్రతి ఒక్క రైతు ప్రభుత్వం ప్రోత్సాహక నగదును పొందాలని తెలిపారు. రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన ప్రభుత్వ సేవలను అందించాలని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, డీ సి చైర్మన్ ఎం ఆర్ కే మూర్తి ,రేపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ కన్వీనర్ మత్తి భాస్కరరావు, జడ్పిటిసి మత్రివాడ పావని, సనకా శ్రీనివాసరావు ,మండల తాతాజీ ,గోగినేని వసుధ, సొంటి సుబ్బయ్య ,మల్లాది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి పార్థివదేహానికి నివాళు లర్పించిన తాటిపర్తి చంద్రశేఖర్



**యర్రగొండపాలెం అఖండ భూమి:** యర్రగొండపాలెం మండల మొగుళ్ళపల్లి గ్రామం సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి పార్థివదేహానికి పూలమాలతో ఘన నివాళులర్పించిన యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ మరియు నియోజకవర్గ వైసిపి నాయకులు.

## సంధిపూడిలో దొడ్డా సత్తిపండు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం "సర్ ఆర్థర్ కాటన్" విగ్రహం ఏర్పాటు.



**ఆలమూరు,నవంబర్ 19(అఖండ భూమి న్యూస్):** తల్లిదండ్రుల జ్ఞాపకార్థం "కాటన్" విగ్రహం,రూ. 5 లక్షలతో నిర్మాణం.తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆలయాలను నిర్మించే వాళ్ళని చూస్తుంటాము. లేదా ఆలయాల నిర్మాణానికి వారి పేరున అధిక విరాళాలు ఇచ్చే వారిని చూస్తాము. కాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం సంధిపూడిలో దొడ్డా సత్తిపండు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అయిదు లక్షల రూపాయలతో డెల్టా రూపశిల్పి సర్ ఆర్థర్ కాటన్ మహాశయుని భారీ విగ్రహాన్ని నిర్మించారు. ఇందులో పెద్ద విశేషమేముంది చాలామంది గోదావరి జిల్లాలో ఇటువంటి విగ్రహాలను రైతు కుటుంబాలు ఏర్పాటు చేస్తూ ఉంటారు కదా అనుకోవచ్చు. కాని ఇతనికి సెంటు భూమి కూడా లేదు. అలాగని కౌలు వ్యవసాయం కూడా చేయడు. మరి ఎందుకు ఆయనంటే అంత అభిమానం అంటే తండ్రికిచ్చిన మాట. సత్తిపండు తండ్రి దొడ్డా వెంకయ్య కూడా వ్యవసాయం చేసేవాడు కాదు. చిన్న కుటుంబం.ఎడ్లు బండి తోలుకుంటూ జీవనం సాగించేవాడు. అయితే ఎప్పుడూ ఈ గోదావరి జిల్లాలు పచ్చదనంతో విరాజిల్లుతున్నాయంటే అందుకు ధవళేశ్వరంలో ఆనకట్ట కట్టిన కాటన్ దేవుడేనని, ఎప్పటికైనా సంధిపూడిలో ఆయన విగ్రహం కట్టాలని చెబుతుండేవాడు. అదే సత్తిపండులో నాటుకు పోయింది. తల్లిదండ్రులు వెంకయ్య, భూలోకం జ్ఞాపకార్థం ఎప్పటికైనా ఈ విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈయనది కూడా చిన్న కుటుంబం. ఇటుకల అమ్మకాలు చేస్తుంటాడు.సొంతంగా ఇటుక బట్టి కూడా లేదు. అయినప్పటికీ తన ముగ్గురు కుమార్తెలకు వివాహం చేసిన అనంతరం ఈ విగ్రహ నిర్మాణానికి పూనుకున్నాడు. అయితే ఆర్థికం స్థోమత అంతగా లేని సత్తిపండు ఈ పెద్ద కార్యక్రమం చేస్తుండటంతో పలువురు దాతలు ముందుకు వచ్చి రూ.రెండు లక్షలు వరకూ విరాళాలు ఇవ్వడానికి సిద్ధపడ్డారు.అయితే అతను తీసుకోలేదు. తండ్రికి ఇచ్చిన మాట ప్రకారం సొంతంగా ఈ భారీ విగ్రహాన్ని నిర్మించి అక్కడ చిన్న పార్కును కూడా ఏర్పాటు చేసారు.విదేశీయుడైన కాటన్ మహాశయుడు చేసిన మేలుకు విగ్రహం ఏర్పాటు చేసిన తీరు ఇప్పుడు ఈ ప్రాంతంలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. గోదారోళ్ల మమకారం అంటే ఇలాగే ఉంటుందని సత్తిపండు చాటి చెప్పాడని సత్తిపండుని పలువురు ప్రశంసిస్తున్నారు.

## సంవత్సరం నర నుంచి వీధిలైట్లకు నోచుకోని చెన్నకేశవ కాలనీ ( ఆదర్శ కాలనీ )




**చెరుకుపల్లి : నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని విద్యుత్ అదాలత్ కమిటీ చైర్మన్ ఎన్ విక్టర్ ఇమ్మానియేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన చెరుకుపల్లిలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక విజయవాడ వారి ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యల అదాలత్ మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు దృష్టికి బాపట్ల డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల నుండి పలువురు విద్యుత్ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. మండల కేంద్రమైన చెరుకుపల్లి శివారు ఆదర్శ కాలనీలో సంవత్సరన్నర కాలంగా వీధిలైట్లు వెలగడం లేదని కాలనీవాసులు సి జి ఆర్ ఎఫ్ చైర్మన్ దృష్టికి తీసుకురాగా సమస్యను త్వరితగట్టిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కాలనీ ఏర్పడి 18 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ విద్యుత్ సమస్యలు పరిష్కారం కాలేదని కాలనీవాసులు వాపోయారు. గతంలో వేసిన కేబుల్ విద్యుత్ సరఫరా లైన్లో కారణంగా షార్ట్ సర్క్యూట్ అవుతూ తరచూ వీధిలైట్లు మాడిపోతుండటమే కాకుండా గృహాలకు వచ్చే విద్యుత్ సరఫరా కూడా తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని కాలనీవాసులు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ శివారులో పంట పొలాల మధ్య 270 గడపగలిగిన కాలనీలో వీధిలైట్లు వెలగక పోవడం వల్ల పాఠశాలకు, కళాశాలకు, ట్యూషన్లకు వెళ్లే విద్యార్థినీ విద్యార్థులు తో పాటు కాలనీవాసులందరూ కూడా చీకటి పడితే నివాస గృహాల నుండి బయటికి రావాలంటేనే భయాందోళన గా ఉందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. కాలనీలో విద్యుత్ సరఫరా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు అదాలత్ కమిటీ సభ్యులు సూచించారు. కార్యక్రమంలో అదాలత్ టెక్నికల్ మెంబర్ కృష్ణ నాయక్, ఆర్ సి హెచ్ శ్రీనివాసరావు ,ఇండిపెండెంట్ నెంబర్ ఏ సునీత ,సూపర్ ఇండెంట్ జి ఆంజనేయులు, స్థానిక విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ పోస్ట్ ల సెలక్షన్ లో అంగాడి శివప్రసాద్ కు మొదటి స్థానం.



**యానాం నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** పుదుచ్చేరి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన అసిస్టెంట్ పోస్టుల డిపార్ట్మెంట్ టెస్టుల్లో యానాం రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ లో యు.డి.సి.గా విధులు నిర్వహిస్తున్న అంగాడి శివప్రసాద్ మొదటి స్థానం సాధించారు. అదేవిధంగా మాదా సుబ్రమణ్యం,మోక లీలావతి కూడా ఎంపికయ్యారు. అసిస్టెంట్ పోస్ట్ లకు ఎంపికైన సందర్భంగా పరిపాలనాధికారి అంకిత్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువాతో సత్కరించారు.

అఖండ భూమి

గురువారం 20 - 11 - 2025

## పాడి రైతులకు టీడీపీ మండల కన్వీనర్ అఫ్జల్ పశువుల దాణ పంపిణీ




**నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** పిట్టలవాని పాలెం మండల పరిధిలోని చందోలు గ్రామం లో పాడి రైతులకు బుధవారం టీడీపీ మండల కన్వీనర్ ఎండీ అఫ్జల్ పశువుల దాణ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డి సి సి ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎండి రజాక్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ శివకుమారి జెవిఓ వెంకటేశ్వరరావు రైతులు తదితరులు పాల్గొన్నారు

## వెల్లంపల్లి దూపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**త్రిపురాంతకం నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని వెల్లంపల్లి మరియు దుపాడు (కేశినేనిపల్లి) గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి గారి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో భాగంగా మండలం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పండించే పంటల గురించి అడిగి తెలుసుకున్నారు. .అలాగే కేశినేని పల్లి గ్రామంలో కంది పంటలను పరిశీలించటం జరిగింది.అదే విధంగా ప్రతి రైతు మోతదు కు మించి ఎరువులు వాడరాదు అని తెలపటం జరిగింది, ఎక్కువ మోతదు లో ఎరువులు వాడటం ద్వారా పురుగుల ఉద్రుతి ఎక్కువ అయి పంటకు నష్టమే కానీ లాభం చేకూరదు అని తెలిపారు. అదే విధంగా వ్యవసాయ అధికారి బి. సంగమేశ్వర రెడ్డి వెల్లంపల్లి గ్రామంలో వరి పంట ను పరిశీలించటం జరిగింది. వరి పంటలో కాండం కుళ్ళు తెగ్గులు, అగ్గి తెగులను గమనించటం జరిగింది. కాండం కుళ్ళు తెగుళ్ల నివారణకు హెక్సకోనజోలే 2.5 మి. లి లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి అని తెలిపారు.పంటలో అగ్గి తెగులు ఎక్కువ గా ఉన్నట్లయితే ట్రైసైక్లోజోల్ 75% డబ్ల్యు. పి నుఎకరానికి 125 గ్రాములు పిచికారీ చేసుకోవాలి అని సూచించటం జరిగింది. అదే విధముగా రబీ సాగు చేసే రైతులకు మినుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు 30% సబ్సిడీ అని తెలిపారు. ధర కిలో 98 రూపాయలు అని తెలపటం జరిగింది. కావలసిన రైతులు స్థానిక రైతు సేవ కేంద్ర సిబ్బంది ని సంప్రదించండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్ జాషువ ,మంత్రు నాయక్ మరియు గ్రామ రైతులు,పెద్దలు పాల్గొన్నారు

## మరోతి శివగణేష్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలు



**జగ్గంపేట నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ఉక్కు మహిళ భారతరత్న ఇందిరాగాంధీ 108వ జయంతిని స్థానిక జగ్గంపేట అంబేద్కర్ నగర్ నందు గల ఇందిరాగాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు మరియు గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు ఇందిరాగాంధీ విగ్రహాలకు జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ పూలమాల అలంకరించి అంజలి ఘటించారు. ఇందిరాగాంధీ అమర్ రహే అని నినదించారు.ఈ సందర్భంగా శివ గణేష్ మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక రూపురేఖలు మార్చింది ఇందిరా గాంధీ అని, ల్యాండ్ సీలింగ్ చట్టాలను తీసుకువచ్చి భూ సంస్కరణ ద్వారా బడుగు బలహీన వర్గాలకు భూములు పంచి పక్కా గృహాలు నిర్మాణం చేయించి సమసమాజ స్థాపనకు పాటుపడింది ఇందిరా గాంధీ అని, బ్యాంకుల జాతీయం చేసింది ఇందిరా గాంధీ అని, కుల వివక్ష రూపుమాపే దానికి అనేకసార్లు చట్టాల్లో మార్పు తీసుకొచ్చింది ఇందిరా గాంధీ అని, ప్రపంచంలోనే అతి శక్తివంతమైన దేశం భారతదేశము అని నిరూపించినది ఇందిరా గాంధీ అని కొనియాడారు. కాబట్టి లౌకిక మతసామరస్య సమసమాజం కావాలంటే రావాలంటే కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకు తెచ్చుకోవలసిన బాధ్యత ప్రతి పౌరుడు పై భారతదేశంలో ఉందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి సభ్యుడు వత్సవాయి సత్యనారాయణ రాజు అనే బాబు, జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ జోడా చైతన్య, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు గొంప కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## జొన్నాడ గ్రామంలో వేడుకగా వేమన రెడ్డి సంఘం వనభోజనాలు.



**ఆలమూరు, నవంబర్ 19(అఖండ భూమి న్యూస్):**మండలంలోని జొన్నాడ గ్రామంలో వేమన రెడ్డి సంఘం ఆధ్వర్యంలో బుధవారం కార్తీక వనభోజనాల ఘనంగా జరిగాయి. ముందుగా గ్రామంలో ఉన్న వేమన విగ్రహానికి రెడ్డి సంఘం యూత్ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, రాష్ట్ర బిజెపి నాయకులు తమలంపూడి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారిని రెడ్డి సంఘం ప్రతినిధులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి,ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి సంఘం అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.అనంతరం వన భోజనాలు చేశారు. లక్కీ డ్రా నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోధర్మకర్తల మండలి సమావేశం










దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడుగారి అధ్యక్షన ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించబడింది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యులైన శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు, ప్రత్యేక ఆహ్వానితులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈనాటి సమావేశంలో మొత్తం 14 అంశాలు చర్చించబడ్డాయి. వీటిలో 11 అంశాలు ఆమోదించబడగా, 2 అంశాలను వాయిదా వేయడం జరిగింది. ఒక అంశం తిరస్కరించబడింది. సమావేశంలో తీసుకోబడిన ముఖ్యమైన నిర్ణయాల గురించి ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక చెంచు గిరిజనులకు నెలలో ఒకరోజున శ్రీస్వామివారి స్పర్శదర్శనం ఉచితంగా కల్పించడం జరుగుతుందన్నారు. ఇందుకోసమై గిరిజనులకు దేవస్థానం గుర్తింపుకార్డులను కూడా అందజేస్తుందన్నారు. జనవరి 12వ,తేదీ నుంచి 18వ, తేదీవరకు మకరసంక్రాంతి బ్రహ్మోత్సవాలను నిర్వహింపజేయడం జరుగుతుందన్నారు. ఈ బ్రహ్మోత్సవాలను అత్యంతవైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోబడుతాయన్నారు. అన్ని ఏర్పాట్లను కూడా ప్రణాళికబద్ధంగా చేబడతామన్నారు. ముఖ్యంగా సంక్రాంతి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయడం జరుగుతుందన్నారు. నంద్యాల జిల్లా, కొత్తపల్లి మండలం శివపురం గ్రామములోని శ్రీ కొలనుభారతి సరస్వతీ అమ్మవారి దేవాలయాన్ని శ్రీశైలదేవస్థాన దత్తత దేవాలయంగా నిర్వహింపజేయాలని దేవదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. సదరు దేవాలయానికి సంబంధించి భూములు, బంగారం, వెండి, ఎఫ్.డి.ఆర్‌లు మరియు నగదును దేవస్థానం ఏర్పాటు చేసిన అధికారుల బృందం మరియు ధర్మకర్తల మండలి సమక్షములో త్వరలో స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు. కొలనుభారతీ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.ముఖ్యంగాఆలయాన్ని దర్శించే భక్తులకు కనీస సదుపాయాలను కల్పించడం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం జరుగుతుందన్నారు. డిసెంబరు 1వ,తేదీ నుంచి, శ్రీస్వామివారి స్పర్శదర్శనం మరియు అతిశీఘ్రదర్శనం భక్తులకు ఉచితంగా లడ్డు ప్రసాదాలను అందజేయడం జరుగుతుందన్నారు. స్పర్శదర్శనం రూ. 500/-లు రుసుము భక్తులకు 100 గ్రాముల బరువుగల రెండు లడ్డుప్రసాదాలను మరియు అతిశీఘ్రదర్శనం రూ. 300/-ల రుసుముతో అలంకారదర్శనం 100 గ్రాముల బరువుగల ఒక లడ్డు ప్రసాదం అందజేయడం జరుగుతుందన్నారు. ప్రసాదాల అందజేతకుగాను టిక్కెట్టుతో పాటు భక్తులకు ప్రసాదం కూపను కూడా ఇవ్వబడుతుందన్నారు. భక్తులు దర్శనానంతరం ప్రత్యేక కౌంటరు నుండి ఈ లడ్డుప్రసాదాలను పొందవచ్చునన్నారు. ఇందుకు ప్రత్యేకంగా సాఫ్టువేరును కూడా రూపొందింపజేయడం జరుగుతుందన్నారు. సాఫ్టువేరు రూపకల్పన వల్ల పారదర్శకంగా టికెట్టుదారులకు ప్రసాదాలను అందజేసే వీలు కలుగుతుందన్నారు. ప్రధానాలయంలోని గోకులాన్ని దాతల సహకారంతో సంప్రదాయరీతిలోనూ, కళాత్మకంగా ఆధునీకరింపజేయడం జరుగుతుందన్నారు. ఈ ఆధునీకరణ పనులకు నాగదుర్గాప్రసాద్, సాయిస్కిల్స్ కళామందిరం, హైదరాబాద్ వారు ఆధునీకరించేందుకుముందుకు వచ్చారన్నారు. ఆలయ వైదిక కమిటీ, ఇంజనీరింగ్ మరియు దేవస్థాన సహాయ స్థపతి సూచనలను అనుసరించి గోకులాన్ని ఆధునీకరిస్తామన్నారు. భక్తులు సూచనలు, సలహాలు పొందేందుకు పలుచోట్ల ఫిర్యాదులు మరియు సలహాల పెట్టెను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భక్తుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా భక్తులు అందించే సూచనలను మరియు సలహాలను కూడా పొందడం జరుగుతుందన్నారు. భక్తులు ఆయా సమాచారాన్ని తెలుసుకునేందుకు వీలుగా పలుచోట్ల మరిన్ని డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భక్తుల సౌకర్యార్థమై క్షేత్రపరిధిలో ప్రధానకూడళ్ళ వద్ద యాత్రిక సహాయ కేంద్రాలు మే ఐ హెల్ప్ యూ సెంటర్లుఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సహాయ కేంద్రాలలో శివసేవకుల స్వచ్ఛందసేవలను వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ఇంకా ధర్మకర్తల మండలి అధ్యక్షుల వారు మాట్లాడుతూ సర్వదర్శనం క్యూలైన్లలోని భక్తులు అధిక సమయం దర్శనానికి వేచివుండకుండా త్వరితగతిన దర్శనాలు చేసుకునే విధంగా ఆయా ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా సాధారణ భక్తుల సౌకర్యాల రూపకల్పన పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తామన్నారు.

# సాగువిధానాల మార్పుతోనే రాష్ట్ర వ్యవసాయరంగానికి.. రైతాంగానికి లబ్ధి : ప్రత్తిపాటి







ఐదు మంత్రాలతో రాష్ట్ర వ్యవసాయరంగాన్ని లాభాల పట్టిస్తేనే రైతులకు మేలు

సాగు విధానాలు మార్చి, రైతాంగానికి మేలు చేయాలన్నదే చంద్రబాబు ఆలోచన.

రైతు సంతోషం కోసమే ఆర్థిక ఇబ్బందుల్ని లక్ష్యపెట్టకుండా ముఖ్యమంత్రి సాగుకు అండగా ఉంటున్నారు.

పీఎం కిసాన్ – అన్నదాతా సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన అన్నదాతా సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రప్రభుత్వ సాయానికి తోడు అదనంగా ఆర్థికసాయం అందిస్తున్నారని, అప్పులు, వడ్డీలు ఇతరత్రా ఇబ్బందులున్నా ఇచ్చిన మాట ప్రకారం అన్నదాతలకు న్యాయం చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం ఆయన చిలకలూరిపేట పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో రైతులు, కూటమినేతలు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించిన పీఎం కిసాన్ %-% అన్నదాతా సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో రైతుల బ్యాంకు ఖాతాలకు నిధులు జమచేశారు. రైతులు అన్నదాతా సుఖీభవ కార్యక్రమాన్ని వీక్షించేలా మార్కెట్ యార్డ్ ఆవరణలో ఎల్ఈడీ స్క్రీన్స్ ఏర్పాటు చేయించిన ప్రత్తిపాటి వారితో కలిసి కడప జిల్లా పెండ్లిమర్రిలో ముఖ్యమంత్రి పాల్గొన్న అన్నదాతా సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమాన్ని కాసేపు వీక్షించారు.రెండో విడత అన్నదాతా సుఖీభవ కింద నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 21,669 మంది రైతులకు 14.13 కోట్లు అందించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. సాగువిధానాలు మారితేనే రాష్ట్ర వ్యవసాయరంగం సుదీర్ఘకాలం నిలుస్తుందని, రైతులకు లాభాలు వస్తాయని, ఈ దిశగా ముఖ్యమంత్రి రైతాంగాన్ని సన్నద్ధం చేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. దానిలో భాగంగా పంచ (ఐదు) మంత్రాల విధానాన్ని కూటమిప్రభుత్వం రైతాంగానికి పరిచయం చేస్తోందన్నారు.

**ఐదు విధానాలతో అధిక ఆదాయం.. వ్యవసాయరంగ ప్రగతి....**

నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, సాగులో సాంకేతికత వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే 5 విధానాల్ని రైతాంగం అమలుచేసినప్పుడే ఆంధ్రప్రదేశ్ రైతన్నలు మంచి లాభాలు పొందుతారని, రాష్ట్ర వ్యవసాయరంగం వేగంగా ప్రగతిబాట పడుతుందని ప్రత్తిపాటి సూచించారు. సాగుతీరు మారాలి.. అన్నదాత బతుకు మారాలన్నదే చంద్రబాబు లక్ష్యమని, అప్పుడే అన్నిరంగాలకు ధీటుగా రాష్ట్ర వ్యవసాయరంగం ఉజ్వలంగా పురోగమిస్తుందన్నారు.

**చంద్రబాబు నాయకత్వం ప్రపంచ దిగ్గజ సంస్థలను ఏపీవైపు చూసేలా చేసింది**

విశాఖ సీఐఐ సమ్మిట్ ద్వారా చంద్రబాబు నాయకత్వం ప్రపంచ దిగ్గజ సంస్థలు, కంపెనీలను రాష్ట్రం వైపు చూసేలా చేసిందన్న ప్రత్తిపాటి, 13 లక్షల కోట్లకు మించిన పెట్టుబడుల ఆకర్షణతో 16లక్షలకు పైగా ఉద్యోగాల కల్పనకు బీజం పడిందన్నారు. ప్రభుత్వం పరిశ్రమలు, సంస్థలతో చేసుకున్న ఒప్పందాల్లో ప్రతి జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వడం, 3 ప్రాంతాల్లో సమానంగా పెట్టుబడులు పెట్టేలా చూడటం జరిగిందన్నారు. డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం వల్లే రాష్ట్రం వేగంగా ప్రగతి సాధిస్తోందని, ప్రజలు చంద్రబాబు నాయకత్వాన్ని బలంగా విశ్వసించినప్పుడే ఏపీ దేశానికే తలమానికంగా నిలుస్తుందని ప్రత్తిపాటి చెప్పారు. కూటమి ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉన్నప్పుడే అన్నివర్గాల ప్రజల భవిష్యత్ బాగుంటుం దన్నారు. విషప్రచారంతో కూటమిప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న వైసీపీ, జగన్ ఆలోచనల్ని ప్రజలు నిర్ద్వందంగా తిప్పికొట్టాలని ప్రత్తిపాటి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు,జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, నియోజకవర్గ అధ్యక్షులు అంబటి సోంబాబు, కందుల రమణ, ఇనగంటి జగదీష్, కూటమి ముఖ్య నాయకులు, అగ్రికల్చర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ టాయిలెట్ దినోత్సవ వేడుకలు



ఆదర్శ ఆయమ్మలకు అరుదైన గౌరవ సన్మానం






**యర్రగొండపాలెం నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యంఇఓ ఆంజనేయులు అధ్యక్షతన ప్రపంచ టాయిలెట్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేయుచున్న ఉత్తమ ప్రదర్శన కనబరచిన ఆయాలను ఘనంగా సన్మానించారు. యంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ పాఠశాలల పరిశుభ్రతే ప్రథమ కర్తవ్యం గా భావించాలని విద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సుమారు 70 మంది ఆయాలను ఏర్పాటు చేసియున్నారనీ , డ్రెస్ కోడ్ తో పాఠశాలకు హాజరు కావాలన్నారు.మండలంలో ఆయాలందరూ చక్కగా విధులు నిర్వర్తిస్తున్నారనీ , శుభాకాంక్షలు తెలియచేశారు. ప్రతి సంవత్సరం ఇదే రోజు 6 మందికి సన్మానం చేస్తున్నట్లు తెలిపారు .ప్రధానోపాధ్యాయులు ప్రతీరోజూ తప్పకుండా ఆయాల హాజర్ ఐయంయంయస్ యాప్ లో వేయాలనీ , రిజిస్టర్ నిర్వహించాలనీ సూచించారు.యంఇఓ 2 మల్లూనాయక్ మాట్లాడుతూ ఆయాలు చాలా చక్కగా పనిచేస్తున్నారనీ , ప్రభుత్వం వారు పంపిణీ చేసిన లిక్విడ్ , మెటీరియల్ ఉపయోగించి టాయిలెట్ , తరగతి గదులు , పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలనీ , వారిపనితీరుకు శుభాకాంక్షలు తెలిపారు.సార్డ్ సంస్థ ప్రతినిధి లక్ష్మి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి , ప్రతీ ఒక్కరూ పరిశుభ్రతపై అవగాహన కలిగి వుండాలనీ , ఆరు బయట మల విసర్జన చేయకూడదనీ , మరుగుదొడ్లు ఉపయోగించుకోవాలనీ , ఐరాస ఆశయాల ప్రకారం పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం యివ్వాలనీ , చేతుల పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలనీ , భోజనానికి ముందు , అలాగే మల విసర్జన అనంతరం తప్పనిసరిగా ఎక్కువ పరిశుభ్రత పాటించాలని , చిన్న చిట్కా తో ఎక్కువ ఆరోగ్యం గా వుండాలన్నారు.జిహెచ్ యస్ ప్రధానోపాధ్యాయులు ఖాశిం మాట్లాడుతూ పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఆయమ్మలకు అవగాహన కల్పించాలని , బాగా పనిచేసే వారికి ఎక్కడైనా గుర్తింపు వుంటుందన్నారు.ఆయమ్మలు లేకపోతే పాఠశాలలు దుర్గంధమవుతాయనీ వారి సేవలను కొనియాడారు. మండలంలోని ఆరు క్లస్టర్ పరిధిలోని ఆయాలను శాలువా , పూలదండ , మెమొంటోలతో సన్మానించారు.సన్మాన గ్రహీతలు

1)చప్పిడి అచ్చమ్మ – యంపిపియస్ వీరభద్రాపురం మెయిన్
2) సుంకరి కోటమ్మ యంపిపియస్ నర్సాయపాలెం
3) సిద్దెల మరియమ్మ యంపిపియస్ కొలుకుల
4) బుజ్జమ్మ జిహెచ్ఎస్ వై పాలెం
5) అచ్చమ్మ ఏజీ పాడు ఈస్ట్

**టీ. మల్లీశ్వరి ఎంపీపీ ఎస్ వీకే నగర్**

ఆయాలను సన్మానించి అభినందనలు తెలిపారు.

కార్యక్రమంలో యంఇఓలతో పాటు వివిధ క్లస్టర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హేమ్లానాయక్ , బాలూ నాయక్ , డిజెవి ప్రసాద్ ఉపాధ్యాయులు , సి ఆర్ యం టీ లు పాల్గొని వారిని అభినందించారు. అంతకు ముందు ఆంజనేయులు ఖాసీం పాఠశాల టాయిలెట్స్ శుభ్రపరిచారు.

# క్వారీ బాంబు బ్లాస్టింగ్‌తో ఇళ్లకు నష్టం ఫిర్యాదు చేస్తే గ్రామ బహిష్కరణ!

## దిరిసినపల్లి బాధిత కుటుంబం ఆవేదనతో అధికారులను ఆశ్రయించిన ఘటన

**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం నరసాపురం పంచాయతీ దిరిసినపల్లి గ్రామ పరిధిలో నడుస్తున్న నల్లరాయి క్వారీల బాంబు బ్లాస్టింగ్ గ్రామస్థులకు పెద్ద ఇబ్బందిగా మారింది. పగటి పూట బ్లాస్టింగ్‌తో ఇళ్లు పగిలిపోవడం, గృహోపకరణాలు ధ్వంసం కావడం, దుమ్ము%-%పొగతో గ్రామం మొత్తం ముంచెత్తబడడం ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో 17 నవంబర్న బాధిత గ్రామస్థులు రంపచోడవరం ఐటీడీఏ పీవోకు ఫిర్యాదు చేశారు. అయితే వారి ఫిర్యాదు చేసిన వెంటనే గ్రామ పెద్దలు ప్రతీకార చర్యలకు దిగుతూ బల్లెం చిన్నల దొర కుటుంబాన్ని బహిష్కరిస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించడం గ్రామంలో కలకలం రేపింది. గ్రామ పెద్దల ఈ అన్యాయంపై బాధితులు రంపచోడవరం ఎస్సై, ఐటీడీఏ ఏపీవో, అలాగే సబ్ కలెక్టర్ కార్యాలయానికి నేరుగా వెళ్లి ఫిర్యాదులు సమర్పించారు. అదనంగా, జిల్లా ఎస్పీ, రంపచోడవరం డీఎస్పీలకు వాట్సాప్ మెయిల్ ద్వారా కూడా వివరాలు పంపారు.







**బాధితుల ఆవేదన "నష్టం చెప్పుకుంటేనే గ్రామ బహిష్కరణ"**

ఈ సందర్భంలో బాధితురాలు బల్లెం గంగాభవాని మాట్లాడుతూ "మా ఇళ్లకు బాంబు బ్లాస్టింగ్ వల్ల గోడలు పగిలిపోతున్నాయి. ఎన్నిసార్లు గ్రామ పెద్దలకు చెప్పినా పట్టించుకోలేదు. క్వారీ నిర్వాహకులు ఇచ్చే డబ్బులు తీసుకోవడమే మాకు అన్యాయం చేస్తున్న అసలు కారణం. మేము పీవో గారికి నిజం చెప్పినందుకే మా కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేశారు" అని కన్నీటితో తెలిపింది. "సమస్యను పరిష్కరించాల్సిన వారు తామే శిక్ష విధిస్తే మేము ఎక్కడికి వెళ్లాలి?" అంటూ ఆమె వేదన వ్యక్తం చేసింది. బాధిత కుటుంబాలు అధికారులను న్యాయం చేయాలని వేడుకున్నారు. గ్రామ బహిష్కరణ చట్టవిరుద్ధం %-% అధికారుల జోక్యం కోరుతున్న ఆదివాసి సంక్షేమ పరిషత్ ఈ ఘటనతో ఆందోళన చెందిన ఆదివాసి సంక్షేమ పరిషత్ బాధితులకు అండగా నిలిచింది. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ

**"గ్రామ బహిష్కరణ అనేది చట్టరీత్యా తీవ్రమైన నేరం."**

"ఫిర్యాదు చేశారనే కారణంతో బాధిత కుటుంబాన్ని మానసికంగా వేధించడం, మూడు రోజులుగా సమావేశాలు పెట్టి దుర్భాషలాడడం, చివరికి రూ.20,000 కట్టాలని డిమాండ్ చేయడం అత్యంత దారుణం." "అధికారులు వెంటనే జోక్యం చేసుకుని గ్రామ పెద్దలపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలి" అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఇకపై ఇటువంటి సంఘటనలు జరగకుండా గ్రామ పెద్దలు సరిదిద్దుకోవాలని, గ్రామ సమస్యలను కలిసికట్టుగా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. అవసరమైతే బాధితుల తరపున న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికి సిద్ధమని తెలిపారు. క్వారీ కారణంగా నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలన్న డిమాండ్ క్వారీ వల్ల ఇళ్లు దెబ్బతింటున్నా, ఆరోగ్య సమస్యలు ఎదురైనా గ్రామ పెద్దలు నిర్లక్ష్యం చేస్తూ, విరుద్ధంగా ఫిర్యాదు చేసిన కుటుంబాన్ని బహిష్కరించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఆదివాసి సంక్షేమ పరిషత్ నేతలు పేర్కొన్నారు. నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పీఠ ప్రసాద్, చోడి ప్రదీప్ కుమార్ దొర, కంగాల అబ్బాయి దొర, అరుణకుమారి, దేవి, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు







**శ్రీశైలం నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగాసుమాంజలి నాట్యాలయం, రాజమండ్రి వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయక ప్రార్థన, తాండవనృత్యకరి, అఖిలాండేశ్వరి తదితర గీతాలకు చందన, రమ్య, సుమ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. రెండవ కార్యక్రమములో భాగంగా విభూది లోవరాజు మరియు వారి బృందం, రాజమండ్రి వారిచే దక్షయజ్ఞంపై బుర్రకథ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి

# వల్లూరి బాబ్జి పలకరించిన మురళిరాజు





**ప్రత్తిపాడు నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన వల్లూరి బాబ్జి ఇటీవల కాలంలో వైజాగ్ హాస్పిటల్ లో హార్ట్ స్టంట్ ఆపరేషన్ చేయించుకున్నారు బాబ్జి ఇంటికి వెళ్లి పలకరించి ఆరోగ్యం వివరాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి ఆ నిరుపేద కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు జువ్వల దొరబాబు పోకనాటి వెంకటేశ్వరరావు తూపాటి బాబ్జి జువ్వల నూకరాజు బత్తిన బాబురావు యాళ్ల ఏసు జువ్వల ముసలయ్య రాపా అప్పన్న రాపా నీలాబాబు ,వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షం.. ' స్పీకర్ అయ్యన్న పాత్రుడు

- మాట తప్పని ముఖ్యమంత్రి చంద్రబాబు.. నేడు రైతుల ఖాతాల్లోకి రూ. 7,000
- నర్సీపట్నం నియోజకవర్గానికి రూ. 23.10 కోట్లు విడుదల
- వివరాలను వెల్లడించిన ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

**నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. మంగళవారం అనకాపల్లి జిల్లా, నాతవరం లో జరిగిన కార్యక్రమంలో స్పీకర్ పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగా నేడు కేంద్ర ప్రభుత్వం వాటా రూ. 2,000, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 5,000 కలిపి మొత్తం రూ. 7,000 లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. గత ఆగస్టులో మొదటి విడతగా రూ. 7,000 ఇచ్చామని, మిగిలిన రూ. 6,000 త్వరలో మరో విడతలో అందజేస్తామని స్పష్టం చేశారు.

?జిల్లాల వారీగా నిధుల వివరాలు:

రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతులకు గాను ఈ ఒక్కరోజే రూ. 3,135 కోట్లు విడుదల చేసినట్లు స్పీకర్ తెలిపారు.

?అనకాపల్లి జిల్లా: జిల్లా వ్యాప్తంగా 2,42,480 మంది రైతులకు సుమారు రూ. 158.40 కోట్లు జమ అయ్యాయి.

?నర్సీపట్నం నియోజకవర్గం: నియోజకవర్గంలోని 35,040 మంది రైతులకు గాను రూ. 23.10 కోట్లు విడుదలయ్యాయి.

?నాతవరం మండలంలోని 10,780 మంది రైతులకు నేడు రూ. 7.12 కోట్లు వారి ఖాతాల్లో పడ్డాయి.

?రైతులు ఈ పెట్టుబడి సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పీకర్ సూచించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రీయ వ్యవసాయం (%చీఫ్‌బత్ఘుశ్రీ ఖీుతీఎఱఅస్త్ర%) వైపు రైతులు మొగ్గు చూపాలని, తద్వారా ఆరోగ్యాన్ని మరియు నేల సారాన్ని కాపాడుకోవచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, జడ్పీటీసీ సుకల రమణమ్మ, ఆర్డీవో వివి రమణ, ఏ డి ఏ శ్రీదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు

**శ్రీశైలం నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానంఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి జ్వాలావీరభద్రస్వామివారికి విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.





# ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కు గురైన వారిలో 34 మంది విద్యార్థినీలు డిచార్జ్





ఏటిడబ్ల్యూఓ క్రాంతి కుమార్ వెల్లడి.





**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న దాదాపు 38 మంది విద్యార్థినీలు ఫుడ్ పాయిజన్ వల్ల తీవ్ర అస్వస్థతకు గురై కెజిహెచ్ మరియూ స్థానిక పి హెచ్ సి లో వైద్యం పొందిన వారందరి ఆరోగ్యం పూర్తిగా మెరుగు పడటంతో బుధవారం 34 మంది విద్యార్థినీలను డిచార్జీ చేసినట్టు ఏటిడబ్ల్యూఓ క్రాంతి కుమార్ తెలిపారు. కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో గత శనివారం ( 15 వ తేదీ న) రాత్రి పదవ తరగతి విద్యార్థినికి బర్త్ డే నిర్వహించిన సందర్భంగా తోటి హాస్టల్ విద్యార్థినీలాంధరికి కేక్ పంపిణీ చేశారు. దీంతో ఆ కేక్ తినిన పిల్లలకు ఫుడ్ పాయిజన్ అయిన కారణంగా ఒక్కొక్కరుగా వాంతులు, విరోచనాలకు గురై తీవ్ర అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. వీరిలో ఇద్దరు పరిస్థితి విషమించడంతో ముందుగా వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా హాస్పటల్ కి తరలించగా అక్కడ డాక్టర్లు సిఫార్సు మేరకు విశాఖ కెజిహెచ్ కు తరలించి వైద్యం అంధించారు .మిలిగిన నలభై మంది వరకు పిల్లలను స్థానిక పి హెచ్ సి లోనే వైద్యం కల్పించారు. వీరిలో కెజిహెచ్ కు తరలించిన వారితో పాటు మిగిలిన 38 మందిలో 18 వ తేదీన 25 మందికి ఆరోగ్యం బాగుండటంతో వారిని డిచార్జ్ చేయగా, 19వ తేదీన కెజిహెచ్ లో ఉన్న ఇద్దరు తో సహా మరో పది మందికి ఆరోగ్యం పూర్తిగా నయం కావటం తో పాటు ప్రస్తుతం వారందరికి మెరుగైన వైద్యం కల్పించటంతో సంపూర్ణ ఆరోగ్యం గా ఉన్నట్టు ఏటిడబ్ల్యూఓ క్రాంతి కుమార్, స్థానిక వైద్యాధికారిణి స్నేహలత , సి హెచ్ ఓ ప్రశాంత్ కుమార్,వైద్య సిబ్బంది తెలియజేసారు. దీంతో బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అనారోగ్య పరిస్థితితో ఉన్న 34 మంది పూర్తిగా నయం అయినట్టు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. మరో 4 గురు విద్యార్థినీలు స్థానిక పి హెచ్ సి లో అబ్జర్వేషన్ లో ఉన్నట్టు ఏటిడబ్యా వో క్రాంతి కుమార్ తెలిపారు.

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా,సర్కారిసేవగా నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# ఆశ్రమ పాఠశాలలో విరివిగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించండి.

పాడేరు అడిషినల్ డి ఏం అండ్ హెచ్ ఓ టి. ప్రతాప్ అదేశాలు.

**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలో ఉన్న అన్ని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విరివిగా విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు, పరిస్థితి పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని పి హెచ్ సి వైద్యాధికారులకు, సిబ్బందికి పాడేరు అడిషినల్ డి ఏం అండ్ హెచ్ ఓ టి. ప్రతాప్ ఆదేశించారు. కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో గత నాలుగు రోజుల క్రితం ఫుడ్ పాయిజన్ అయిన కారణంగా దాదాపు 50మంది విద్యార్థినీలు తీవ్ర అస్వస్థతకు గురై హాస్పటల్ కు చేరిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో పలువురు విద్యార్థినీలకు ఆరోగ్యం విషమించడంతో ఇద్దరునీ కేజీహెచ్ కు తరలించి వైద్యం అందించగా, మరో 34 మందికి పైగా బాలికలను స్థానిక పి హెచ్ సి లో వైద్యం అందించారు. దీంతో జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తక్షణ ఆదేశాలతో బుధవారం ఇక్కడ ఆశ్రమ బాలికల పాఠశాల ఆవరణలో ఉన్న పరిస్థితి పై, చుట్టూ పరిసరాల పరిశుభ్రత, నీటి నిల్వ సామర్థ్యం కలిగి ఉన్న ప్రదేశం తదితర వాటిపై ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. విధ్యార్థులకు అందించే వంట గదిలో పరిస్థితి పరిశీలించి తక్షణమే పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. అనంతరం హెచ్ ఎం గోపాల్ తో సమావేశం అయి ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్య తో పాటు తగిన సూచి కలిగిన ఆహారం అందించాలని సూచించారు. అలాగె స్థానిక పి హెచ్ సి సందర్శించిన అడిషినల్ డి ఏం అండ్ హెచ్ వో స్థానిక వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తో మాట్లాడుతూ ప్రతి వారం ఆశ్రమ పాఠశాలలో విధిగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి పిల్లల ఆరోగ్య పరీక్షలు జరిపి వారికి వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి నీ, విధ్యార్థులకు ఆరోగ్య పరిస్థితి పై తగిన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుంటూ రికార్డు నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. నాలుగు రోజుల పాటు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీలకు కలిగిన ఆరోగ్య పరిస్థితి పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ఏ ఒక్కరికీ ప్రమాద పరిస్థితి లేకుండా తగిన వైద్య సేవలు అందించటం పట్ల అడీషినల్ డి ఏం అండ్ హెచ్ వో ప్రతాప్ పి హెచ్ సి వైద్యాధాకారులు జగదీష్ నాయక్,స్నేహాలత తో పాటు సి హెచ్ ఓ ప్రశాంత్ కుమార్, సిబ్బంది ని అభినందించారు.ఈ సందర్భనలో వైద్యాధికారులు స్నేహలత, జగదీష్ నాయక్ సి హెచ్ ఓ ప్రశాంత్ కుమార్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 23న ఆర్టీసీ కార్మికులకు ఉచిత కంటి వైద్య శిబిరం : ప్రత్తిపాటి

ఆర్టీసీ సిబ్బందితో పాటు, ప్రజలు కూడా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కంటి వైద్య శిబిరం గోడపత్రికలు ఆవిష్కరించిన ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాటి ఫౌండేషన్, సామాజిక వేత్త కంచర్ల శ్రీనివాసరావు.సంయుక్త సహకారంతో ఆర్టీసీ కార్మికులకోసం శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్టు మాజీమంత్రి ప్రత్తిపాటి తెలిపారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం గోడపత్రికల్ని కూటమి నాయకులతో కలిసి ఆవిష్కరించిన ప్రత్తిపాటి విలేకరులతో మాట్టాడారు. పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలో 23వ తేదీన ఆదివారం నాడు ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వహణలో 37వ ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే ప్రత్తిపాటి చెప్పారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ గతంలో ఎన్నోసార్లు శంకర కంటి ఆసుపత్రి యాజమాన్యంతో కలిసి నియోజకవర్గంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించిందని, ఎప్పుడూ 7 నుంచి 10 వేల మంది వైద్య సేవలు పొందేవారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాక్షేమం కోసం నిర్వహించే వైద్య శిబిరాల్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి కోరారు. కార్యక్రమంలో ,టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్ ,మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మద్దూరి వీరారెడ్డి , కుర్ర రత్తయ్య, ముద్దన నాగేశ్వరరావు, ఆర్టీసీ డీఎం రాంబాబు, టి.యన్.టి.యు.సి నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, బోనం శ్రీనివాసరావు, అద్దంకి వర ప్రసాద్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

# ఉక్కుమనిషిగా దేశ అభివృద్ధి కోసం కృషి చేసిన ఇందిరమ్మ....

## ఇందిరమ్మ చీరల పంపిణీ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి....




**హైదరాబాద్ నవంబర్ 19. (అఖండభూమి న్యూస్):** దేశంలో రాజకీయ శూన్యత ఏర్పడిన సమయంలో ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బుధవారం నాడు హైదరాబాదులో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఇందిరా గాంధీ ఎంతో కృషి చేశారని తెలిపారు. ఇందిరాగాంధీ ప్రభుత్వ హయాంలో బ్యాంకుల జాతీయకరణ, భూ సీలింగ్ చట్టం తెచ్చి పేదలకు భూములు పంచి, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించిన గొప్ప ప్రజా ప్రతినిధిగా ఆమెకే సాధ్యం అయ్యిందని కొనియాడారు. పాకిస్తాన్తో యుద్ధం సమయంలో పాకిస్తాన్ కు దీటుగా నిలబడి స్తాను ధైర్యంగా ఎదుర్కొన్న దేశాలు ఇందిరమ్మ అని అన్నారు. దేశానికి బలమైన నాయకత్వం అందించిన ఘనత ఇందిరా గాంధీదని కొనియాడారు. ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ముందుకు వెళుతుందని తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు పెట్రోల్ బంకులు నిర్వహించేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఆర్టీసీలో 1000 బస్సు ర్యాక్కు మహిళలను యజమానులుగా చేశామని అన్నారు. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నత కలిగించే కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందని హామీ ఇచ్చారు. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండడం మంజూరు చేస్తున్నామని తెలిపారు. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. కోటి మంది ఆడబిడ్డలను కోటేశ్వరుని చేయాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారపెట్టి గౌరవించాలని సదుద్దేశంతోనే చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టామని వివరించారు. కోటిమంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించి, అమలు చేస్తుందని చెప్పారు. ఇందిరమ్మ జయంతి రోజున ప్రారంభించిన ఈ కార్యక్రమం డిసెంబర్ 9 వరకు గ్రామీణ ప్రాంతాలలో పంపిణీ చేస్తామని తెలిపారు.మార్చి ఒకటి నుంచి 8 వరకు మహిళా దినోత్సవం వరకు పట్టణ ప్రాంతాలలో చీరల పంపిణీ చేస్తామని చెప్పారు. మహిళలు ఎవరు ఆందోళన చెందవద్దని, ప్రతి ఆడబిడ్డకు చీరను అందిస్తామని హామీ ఇచ్చారు. మొదటి విడతల్లో 65 లక్షల చీరలు పంపిణీ చేయబోతున్నామని తెలిపారు. చీరల ఉత్పత్తికి సమయం పడుతున్న నేపథ్యంలో రెండు విడుదలగా చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించామని అన్నారు. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలని సూచించారు. మీరే ఇందిరమ్మ చీరలకు బ్రాండ్ అంబాసిడర్ గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, తదితరులు పాల్గొన్నారు....

# కంటి ఆరోగ్యం కోసం ఖచ్చితంగా ఈ పండ్లు తినాల్సిందే



కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. కొన్ని ప్రత్యేకమైన పండ్లు జుట్టు, చర్మం వంటి వాటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అవసరమైన పోషకాలను అందించడంతో పాటు కంటి చూపును కూడా మెరుగుపరుస్తాయి. కంటి సమస్యలను తగ్గించుకోవడానికి సహాయపడే పండ్లను తీసుకోవడం ద్వారా మీరు మీ కంటి ఆరోగ్యాన్ని పెంపొందించవచ్చు. అలాంటి కొన్ని పండ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. మామిడి పండ్లలో ఉండే బీటా కెరోటిన్ వల్ల అది శరీరంలో విటమిన్ ఏగా మారుతుంది. విటమిన్ ఏ కంటి ఆరోగ్యానికి ఎంతో అవసరం. దీని వల్ల కంటి వెలుగు మెరుగుపడుతుంది. మామిడి పండ్లు తింటే రేచీకటి సమస్యలు, కంటి కురులు తగ్గిపోతాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని పెంచేందుకు సహాయపడతాయి. బొప్పాయిలో పుష్కలంగా ఉండే విటమిన్ సి, విటమిన్ ఇ, బీటా కెరోటిన్ కంటి ఆరోగ్యానికి బాగా ఉపయోగపడతాయి. ఈ పండ్లు కంటి కీళ్లను కాపాడే ప్రక్రియలను ప్రోత్సహిస్తాయి. బొప్పాయి తినడం వల్ల కంటి సంబంధిత వ్యాధులు తగ్గుతాయి. అలాగే కంటి వెలుగును పెంచడంలో కూడా సహాయపడతాయి. కివీలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ కంటిలోని రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. కివీ పండ్లు కంటిలోని రక్త ప్రసరణను పెంచి.. కంటి సమస్యలు దూరం చేయడంలో సహాయపడతాయి. కివీ తినడం ద్వారా కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. నేరేడు పండ్లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ పండ్లు కంటి సంబంధిత సమస్యలను తగ్గించడంలో, దృష్టి సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. పుచ్చకాయలు అధికంగా నీటిని కలిగి ఉంటాయి. ఈ పండ్లు కంటిని హైడ్రేటెడ్‌గా ఉంచటంలో కీలకమైనవి. పుచ్చకాయలు తింటే కంటి సమస్యలు తగ్గిపోతాయి. ఇవి పొడి కన్నుల సమస్యను తగ్గించడంలో కూడా సహాయపడతాయి. అరటి పండ్లలో విటమిన్ ఏ, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. వీటి వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి పండ్లు కంటి న్యూట్రియంట్స్‌ని పునరుద్ధరించడంలో సహాయపడతాయి. ఇవి కంటి సంబంధిత సమస్యలను కూడా తగ్గిస్తాయి. డ్రాగన్ ఫ్రూట్ రుచికరమైన పండు.. ఇది విటమిన్ సి పుష్కలంగా కలిగి ఉంటుంది. ఈ పండులోని పోషకాలు కంటి ఆరోగ్యాన్ని పటిష్టం చేస్తాయి. డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల కంటి వెలుగు పెరిగి కంటి సమస్యలు తగ్గిపోతాయి. సీతాఫలం ఎంతో రుచికరమైన పండు. ఇందులో విటమిన్ బి, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. వీటి వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. సీతాఫలం కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించే పోషకాలను అందిస్తుంది. సిట్రస్ పండ్లు కూడా కంటి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైనవి. నారింజ, నిమ్మ, జామ, ద్రాక్ష వంటి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఈ పండ్లు కంటి కీళ్లను కాపాడటంలో, దృష్టి సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయి. సిట్రస్ పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు కంటిని ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి ఆరోగ్యం నిరంతరం కాపాడుకోవాలి. అందుకు సరైన ఆహారం, ముఖ్యంగా పండ్లు తీసుకోవడం చాలా అవసరం. మామిడి, బొప్పాయి, కివీ, నేరేడు, పుచ్చకాయలు వంటి పండ్లను ఆహారంలో చేర్చుకుంటే కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. ఈ పండ్లను ప్రతిరోజూ తీసుకోవడం ద్వారా కంటి సంబంధిత సమస్యలు తగ్గిపోతాయి.

# జుట్టు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా..? ఇలా చేయండి.. మంచి రిజల్ట్ ఉంటుంది..!



ప్రతి ఒక్కరికీ మంచిగా, ఒత్తుగా జుట్టు ఉండాలని ఉంటుంది. కానీ ఇప్పుడున్న లైఫ్‌స్టైల్, సరైన తిండి తినకపోవడం, టెన్షన్ల వల్ల చాలా మందికి జుట్టు సమస్యలు వస్తున్నాయి. కొందరికైతే చిన్న వయసులోనే జుట్టు ఊడటం, తెల్లబడటం జరుగుతోంది. దీనికి మంచి పరిష్కారం మందార పువ్వు. ఇది జుట్టు ఆరోగ్యాన్ని పెంచుతుంది. చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోవడం, తెల్లగా మారడం, బలహీనంగా ఉండటం వంటి సమస్యలు వస్తాయి. మందార పువ్వులో ఉండే విటమిన్లు, అమైనో ఆమ్లాలు, పోషకాలు జుట్టును బలంగా చేయడానికి, పెరగడానికి సహాయపడతాయి. మందార పువ్వు జుట్టు మొదళ్లను గట్టిగా చేసి వాటికి రక్షణ ఇస్తుంది. దీనిలో ఉండే పోషకాలు జుట్టుకు కావలసిన ప్రోటీన్ ను అందించి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మందార పువ్వు చుండ్రును తగ్గించడంలో కూడా బాగా పని చేస్తుంది. చుండ్రు వల్ల తల దురదగా ఉండటం, జుట్టు పాడవడం జరుగుతుంది. మందార పువ్వు ఈ సమస్యను తగ్గించి తలని శుభ్రంగా ఉంచుతుంది. ఇది జుట్టుకు చాలా మంచిది. కొన్ని మందార పువ్వులు తీసుకొని మెత్తగా రుబ్బి రసం తీయాలి. ఈ రసంలో కొంచెం పెరుగు, కొద్దిగా కాఫీ పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి 45 నిమిషాల తర్వాత తలస్నానం చేయాలి. ఇలా చేస్తే జుట్టు బలంగా మారుతుంది.. తెల్ల జుట్టు కూడా నల్లగా మారే అవకాశం ఉంది. మందార పువ్వులు, ఆకులు నీటిలో వేసి మరిగించాలి. ఆ నీరు చల్లారిన తర్వాత జుట్టు కడగడానికి ఉపయోగించాలి. ఇలా చేస్తే జుట్టు శుభ్రంగా ఉంటుంది, చుండ్రు సమస్యలు తగ్గుతాయి. మందార పువ్వులో ఉండే పోషకాలు, ముఖ్యంగా విటమిన్ సి, అమైనో ఆమ్లాలు జుట్టు బాగా పెరగడానికి సహాయపడతాయి. ఇవి జుట్టును బలంగా చేసి దాని కుదుళ్లను గట్టిపరుస్తాయి. జుట్టు లోపలి నుండి ఆరోగ్యంగా ఉండటానికి మందార పువ్వులోని పోషకాలు చాలా ముఖ్యం. జుట్టు సమస్యలు వచ్చినప్పుడు మందార పువ్వు ఒక మంచి, సహజమైన పరిష్కారం. ఇది జుట్టును బలంగా చేయడమే కాకుండా చుండ్రును కూడా తగ్గిస్తుంది. జుట్టు పెరగడానికి, ఆరోగ్యంగా ఉండటానికి మందార పువ్వు ఒక అద్భుతమైన సహజ చిట్కా. మందార పువ్వు జుట్టు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరమైన సహజమైన మందు. మంచి ఆహారం తీసుకుంటూ మందార పువ్వును వాడితే జుట్టు బలంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఇది జుట్టు పెరగడానికి, చుండ్రు తగ్గడానికి, జుట్టు శుభ్రంగా ఉండటానికి బాగా సహాయపడుతుంది. మందార పువ్వు జుట్టుకు చాలా మంచిదైనా.. మొదటిసారి వాడేటప్పుడు కొంచెం జాగ్రత్తగా ఉండాలి. కొందరికి ఇది పడకపోవచ్చు, దురదలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి జుట్టు మొత్తానికి పెట్టే ముందు కొంచెం చర్మం మీద రాసి చూడాలి. ఏ ఇబ్బంది లేకపోతేనే వాడాలి.

# బాధితులను పరామర్శించిన క్యామ....







**ఆలేరు నవంబర్ 19.(అఖండభూమి న్యూస్):** భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని జనగామ శాసనసభ నియోజకవర్గం, సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని అకునూరు గ్రామానికి చెందిన

శెట్టే భాస్కర్ (45),
హరిణి (45),
ప్రణవి (30),
అయ్యాలం (28),
కావ్య (15 ) లు

గ్యాస్ సిలిండర్ పేలి గాయాలతో సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం బుధవారం నాడు క్షతగాత్రులను కలిసి పరామర్శించారు.అనంతరం శతగాత్రుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం



అందించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్



నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# రోడ్డు ప్రమాదంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయ అందజేత



**ఏలేశ్వరం. నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల కిర్లంపూడి మండలం సోమవరం గ్రామము వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఏలేశ్వరం పట్టణానికి చెందిన కాకాడ రాజు కుటుంబ సభ్యులను నగర పంచాయతీ నాయకులు బొద్దిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి,పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,సూచనలుతో ప్రమాదానికి కారణమైన కారు యజమాని ద్వారా ఐదు లక్షల రూపాయల నగదును సేకరించి బాధిత కుటుంబానికి బొద్దిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి చేతుల మీదగా అందజేశారు. కాకాడ రాజు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండగుడి నాగబాబు, కోణాల వెంకటరమణ, పెంద్ర శ్రీను, అనంతరపు రాజు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ జొన్నాడ వీరబాబు, సామంతులు గోపి, నడిపల్లి శివ,గెద్ద అప్పన,బుర్ల మణికంఠ, కాకడ వెంకట్రావు, పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...

# డ్రోన్లతో రైతులకు ఎంతో మేలు స్పీకర్ అయ్యన్న



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ఎన్డీఏ కూటం ప్రభుత్వం అన్నదాత సుఖీభవ ప్రధానమంత్రి కిసాన్ సమాధి పథకం కింద ప్రతి రైతుకు 20వేల రూపాయలు పెట్టుబడి సహాయ నిధి కింద మంజూరు చేస్తామని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండవ విడతగా 7000 రూపాయలు బుధవారం మంజూరు చేయడం జరిగిందని రైతులు యాంత్రికరణ విధానముల వ్యవసాయం చేస్తే రైతు తన పంటకే మందులు పిచ్చుకారి చేసే విధానానికి డ్రోన్లు సబ్సిడీ ద్వారా ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందని తద్వారా తక్కువ పెట్టుబడి తో డ్రోన్ లో ఎరువులు పిసికారి చేసి పంటలకు మేలైన పంటలు దిగుబడి వచ్చే విధంగా అవుతుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం రాజన్న వీర సూర్యచంద్ర వెలగా వెంకటకృష్ణారావు తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ టిడిపి మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వాగ్దేవికళాశాలలోఘనంగా మాజీ ప్రధాని ఇందిరమ్మ 108 వ జయంతి కార్యక్రమం..



**పుల్లల చెరువు నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండల పరిధిలోనిలో దివంగత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పేదల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించారని ఆమె సేవలు మరువలేవని యర్రగొండపాలెం వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాల చైర్మన్ కరస్పాండెంట్ కె అంకమ్మరావు. ఏ వో. పి బాలు నాయక్ ఈ కార్యక్రమంలో కొనియాడారు. బుధవారం వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాలలో ఇందిరాగాంధీ 108 వ జయంతిని ఘనంగా నిర్వహించినారు. కళాశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయ నీలు విద్యార్థులు ఘనంగా పాల్గొన్నారు. కళాశాలలోఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు . ఈ సందర్భంగా చైర్మన్ కరస్పాండెంట్ కె అంకమ్మరావు. మాట్లాడుతూ ఇందిరా గాంధీ జయంతి నవంబర్ 19న జరుపుకుంటారు. ఈ రోజున ఆమె దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకుని, ఆమె చిత్రపటాలకు నివాళులు అర్పిస్తారు. భారతదేశానికి మొదటి మహిళా ప్రధానమంత్రిగా ఆమె నిలిచారు. అలాగే ఏ. వో పి. బాలు నాయక్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ 108వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారు. దేశవ్యాప్తంగా ఇందిర చేసిన సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలను జరుపుకుంటున్నారు. అని అయినా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయనీలు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు విశ్వనాథపురం విద్యార్థిలు ఎంపిక





**పుల్లల చెరువు నవంబర్ 19 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం విశ్వనాథపురం లో జడ్పీహెచ్ఎస్ స్కూల్ పాఠశాల విద్యార్థులు ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో 69వ ఆటల పోటీలో 18 వ తారీఖున డివిజనల్ లెవెల్ లో జిల్లా లెవల్ కు సెలక్ట్ అయినట్టు పాఠశాల ప్రిన్సిపల్ పి పోలురాజు. పాఠశాల పిడి ఎం కోటేశ్వరరావు. తెలిపారు. జిల్లా లెవల్ కు సెలక్ట్ అయిన విద్యార్థులు స్టేట్ లెవెల్ కి వెళ్లి ఆడతారని పిడి కోటేశ్వరరావు తెలిపారు . పిడి కోటేశ్వరరావు చెప్పిన విధంగా విద్యార్థులు క్రమశిక్షణతో జిల్లాస్థాయి ఖోఖో పోటీలో పాల్గొని ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రోత్సాహంతో జిల్లాస్థాయికి ఎంపికయ్యామని వారికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వనాథపురం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 69వ పాటల పోటీల్లో జిల్లా స్థాయిలో ఎంపికై సందర్భంగా ఉపాధ్యాయులు పాఠశాల చైర్మన్ గ్రామస్తులు విద్యార్థుల్ని అభినందించారు.

# పంట నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలి....

## సిపిఎం డిమాండ్....





**ఆలేరు నవంబర్ 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని కాటమయ్య బస్తీ ప్రాంతంలో పందుల దాడిలో వరి పంట నష్టపోయిన రైతు చిన్నం రాములు కు ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించి, ఆదుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు ఆయన సిపిఎం నాయకులతో కలిసి పందుల దాడిలో నష్టపోయిన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాములు తనకున్న రెండు ఎకరాల భూమిలోని ఒక ఎకరం వరి పంట చేతికి వచ్చిన రెండు మూడు రోజుల్లోనే పందులు దాడి చేసి వరి పంటను నామరూపాలు లేకుండా తినేశాయని చెప్పారు. కనీసం వడ్ల గింజ సైతం పొలంలో కనిపించిన పరిస్థితి ఉన్నదని అన్నారు. రాములు తన పొలంలో ఎంత వెతికిన వడ్ల గింజలు లేని పరిస్థితితో ఆవేదన చెందుతున్నారని తెలిపారు. వరి పంట పక్కనే ఉన్న పత్తి పంట సైతం పందుల దాడిలో నష్టపోయిందని వివరించారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఆంజనేయులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని చేతికి వచ్చిన సమయంలో నష్టపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. పందుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పందుల యజమాలను పిలిచి బహిరంగ ప్రదేశాలలో పందుల పెంపకంపై నిషేధం విధించాలని సూచించారు. ఈ విషయంపై ఇప్పటికే అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. వెంటనే పంట నష్టపోయిన రాముడు పంటను పరిశీలించి తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, మోరిగాడి మహేష్, బాలయ్య, కావడి రామచంద్రయ్య, మొరిగాడి అంజయ్య, జలంధర్, రామచంద్రయ్య, మధు, అంజయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు....